R.No.M. 3152.

14 పేజీలు అర్ధణా.

ప్రతి గ్రామ కుటీరంలో నిండాలె. ప్రతిఒక్కరు చదువు కోవాలె, ఆశను—	# జమీన్ రైతు లోకానికి అన్నంపెట్టేది నేను- ... తిండిలేక మలమల మాడి చచ్చేది నేను- —రైతు.	సంవత్సరం చందా రు 3 — పల్లెల్లో ప్రకటన లందించాలంటే ఇదే—

సంపుటము 9 | శుక్రవారము - 21—1—38. | సంచిక 3

పుల్లరిపన్ను, ఫారెస్టు ఆఫీసర్ల [illegible]గొండితనము తొలగవలెను.

—x—

అడవులను వృద్ధిచేయుట, సంరక్షించు కార్యము అటవీ పంచాయతులకు వదలవలెను.

—x—

రాష్ట్రపుల్లరిఆదాయము 6 లక్షలు. ఈపుల్లరి రద్దువలన ప్రభుత్వమునకు విశేషనష్టము లేదు.

ఆంధ్రదేశ అటవీ రైతాంగసభలో ఆచార్య రంగాగారి అధ్యక్షోపన్యాసము.

కర్నూలుజిల్లా కంభమునందు 19 ఉదయం ఆంధ్రదేశ అటవీ రైతాంగ మహాసభ జరిగెను. ప్రొఫెసరు యన్. జి. రంగాగారు (ఢిల్లీ అసెంబ్లీ సభ్యులు) యీ సభకు అధ్యక్షత వహించిరి. రంగాగారు తమ అధ్యక్షోపన్యాసమునందు యీక్రింది విషయములను చెప్పిరి:—

మన దేశములో అడవులను పెంచి వృద్ధిచేయు విషయములో సర్కారువారికి, రైతులకును విశేష సంఘర్షణము జరుగనక్కరలేదు. అడవులు వృద్ధికావలెననుకోరిక రైతులకే సహజసిద్ధముగా కలదు. అడవిపందుల బాధలకును, అడవిదొంగల కోలాహలములకును, క్రూరవనచరములవల్ల కలిగెడి ప్రాణాపాయములకును కూడ వెరువక అహోబిలం కొండకనుమలలోను, హిమాలయప్రాంతములలోను, సహ్యాద్రివింధ్య పర్వత ప్రదేశములలోను పడమటి కనుమలయందును రైతులెంతో కష్టములకోర్చియైనను అచటి అడవులలో రైతులు కష్టించి కృషిచేయుచున్నారు.

అడవులలోని కష్టజీవులగు యీరైతులు అడవులను ధ్వంసముచేయుచున్నారని వారిని నిందించుట చాలా అక్రమము. వారే అనేకవృక్షములను నాటి అడవులను వృద్ధిచేయుచున్నారు. అడవులలో అగ్నిప్రమాదములు కలిగి వృక్షములు నాశనము కాకుండ, యితరులు చెట్లను కొట్టుకొనిపోకుండ యీ అడవులలోని కర్షకులు వానిని కష్టించి కాపాడుచున్నారు. అడవులను పెంచి వృద్ధిచేయుటకు అటవిక రైతాంగము ఎంత శ్రద్ధ వహించుచున్నదో మద్రాసురాష్ట్రములోని అటవీ పంచాయితీలు ఏవిధముగా అందుకు అక్కరకు వచ్చుచున్నవో లోకమునకు వెల్లడియైయున్న విషయమే. మనరాష్ట్రములోని ఫారెస్టు పంచాయితీలు లక్షలకొలది క్రొత్తవృక్షములను నాటి చుట్టును మేకలు మేయకుండ యీ అటవీపంచాయితీలు కట్టుదిట్టము చేయగల్గెను. కాబట్టి అటవీ[illegible] దోహదవిషయములో సర్కారువారికి రైతులు చక్కగా తోడ్పడగలరు. రైతులను సర్కారు వారు తమకు చేయూతగా స్వీకరించి తమకు సహచరులనుగా జేసికొనవలెను. కర్షకులపై అట్టి బాధ్యతలను సర్కారువారు ఒప్పచెప్పవలెను.

ఈవిధముగా సర్కారువారికిని రైతులకును సాహచర్యము సహకారము వృద్ధియైనయెడల [illegible] అటవీ తగాదాలవల్ల కలిగెడి అనవసరమైన [illegible]ములు కోర్టుఖర్చులు తొలగిపోవును. ఎచ్చటనైన కొన్నిచోట్ల ఎవరైన హద్దుమీరినయెడల అటవీ పంచాయితీలవల్లనే అట్టి చిల్లరతగాదాలు పరిష్కరింపబడగలవు. ఈరీతిగా జనులకు అధిక స్వాతంత్ర్యములను ఒప్పచెప్పినయెడల అడవులు ధ్వంసమగునని సర్కారువారు భయపడనక్కరలేదు. అటవీపంచాయితీలకు మనకు [illegible] గల విలువగల అడవులను ఒప్పచెప్పుట [illegible]లేదు. [illegible] గు మహోపకారములు గల అడవులను ఫారెస్టు [illegible]ట్టుమెంటు అధికారులే [illegible]పాలించ గలరు. చుట్టుప్రక్కల నివసించు కర్షక కార్మిక జనసహాయముతో వారు అట్టి అడవులను కాపాడుచుండగలరు. చిన్నచిన్న అడవులను ఫారెస్టు పంచాయితీలకు ఒప్పజెప్పినయెడల అడవులను వృద్ధిచేయుటలో ప్రజలలో కొంత స్వతంత్రకృషి సామర్థ్యమును వృద్ధిచేసినట్లగును.

పుల్లరిపన్నును రద్దుచేయవలెను.

భారతదేశమంతటను పుల్లరిపన్ను వసూళ్లు మొత్తము రూ 82 లక్షలు మాత్రమే. అడవులలో పశువులను మేపుకొనినందుకై ఈపుల్లరిపన్నును పేద రైతులవద్దనుండి వసూలు చేయుచున్నారు. మద్రాసురాష్ట్రములో పుల్లరివల్ల రూ 6 లక్షలకంటె ఎక్కువ వసూలువచ్చుటలేదు. ఈపుల్లరిని రద్దుచేసినయెడల మద్రాసు ప్రభుత్వమునకు కలిగెడు నష్టము రూ 6 లక్షలకంటె ఎక్కువ ఉండదు. ఈపుల్లరిని రద్దుచేయుటవల్ల సర్కారుకు విశేషనష్టము లేకపోయినను అస్వల్పసహాయము వల్ల రైతులెంతో ఆనందించెదరు. వారి పశువులకు గ్రాసదానము చేసినట్లగును. ఆపేద రైతులకది పెన్నిధిగా నుండగలదు. బొంబాయి ప్రభుత్వము వారు పుల్లరిని పూర్తిగా రద్దుచేసిరి. సింధురాష్ట్ర ప్రభుత్వము పుల్లరిపన్ను మూడవవంతులు తగ్గించినది. మన మద్రాసు ప్రభుత్వముకూడ యీపనిని చేయవలసియున్నది.

ఫారెస్టు ఆఫీసర్ల లంచగొండితనము

ఫారెస్టు ఆఫీసర్లు ఎన్నెన్ని లంచములుమామూళ్లను రైతులవద్దనుండి తీసుకొనుచున్నారో, ఆమామూళ్లకై వారిని ఏవిధముగా పీడించుచున్నారో పత్రికలలో తరుచు చదువుచునే యున్నాము. రైతులట్టి మామూళ్లను యివ్వనిరాకరింపరాదా, అని అడగవచ్చును. కాని వారికి కావలసిన పదార్థము లనేకము అడవిలోనుండి వారు తెచ్చుకొనవలసియున్నారు. అందువల్ల ఫారెస్టు ఆఫీసరులను వారు సంతృప్తిపరచక గత్యంతరములేదు.

జమీందారీ అడవులలోని ఆఫీసర్లతో రైతులు పడెడిపాట్లును ఇక వర్ణింప నక్కరలేదు. జమీందారీ ఫారెస్టులను కూడ సర్కారువారి ఫారెస్టు డిపార్టుమెంటు క్రిందనే ఉంచి పరిపాలించే యెడల జమీందారీ అడవులలోని అక్రమ చర్యలన్నియును అంతరింపగలవు.

అడవులను పాడుచేయవలెనని రయితులు సంకల్పించుటలేదు. అభివృద్ధికావలెననియే రైతులు కోరుచున్నారు. అటవీ పంచాయతీల యేర్పాటు చేసి అడవులను వృద్ధిచేసి కాపాడవలసిన కార్యభారమును సదరు పంచాయతీలకు ఒప్పచెప్పవలెను, లేదా అట్టి బంజరు భూములు వ్యవసాయ యోగ్యములయిన యెడల కో-ఆపరేటివు సొసైటీల యేర్పాటుచేసి సదరుసహకార కర్షకసంఘములకు ఆబంజరుభూములు సేద్యము నిమిత్తమై పంజూరు చేయవలెను. అడవులలో అనేకరకములైన పశువులగడ్డిని ఫలవృక్షములను పెంచవచ్చును. అట్టి వనదోహదశాస్త్ర విషయములను ఫారెస్టు పంచాయితీదారులకు నేర్పుటకై శిక్షణాలయమును ఏర్పాటుచేయవలెను. అటవీజాతుల వారికి అటవీ దోహదవిషయములను [illegible] పరిశ్రమ[illegible]యందును పంచి శిక్షణము నొసంగుటకును వారికి కూడ కో-ఆపరేటివ్ సొసైటీ వ్యవహారపద్ధతులను అలవాటు చేయవలెను. వారికి రోడ్లరహదారీ సౌకర్యములను పానీయ సౌకర్యములను ఆస్పత్రులను ఏర్పాటుచేయవలెను.

మద్రాసురాష్ట్ర ప్రభుత్వమువారు సాలీనా రూ 10 లక్షలు వెచ్చించినయెడల అడవులలో జీవించు కర్షకజనులు ఉద్ధరింపబడగలరు. అడవులు వృద్ధికాగలవు. ఫారెస్టు డిపార్టుమెంటు న్యాయముగా ప్రవర్తింపగలదు. ఈ చిన్నవిషయములలో ప్రభుత్వము శ్రద్ధవహించనియెడల, ప్రజలు చివరకు సత్యాగ్రహముచే సాధనముగా అవలంబింపవలసిన వారగుదురు.

రైతులు తమ నిత్యకృత్యావసరములకు అడవులలో నుండి తెచ్చుకొనవలసిన వస్తుసామగ్రిని అనగా, కట్టెలు, కలప, ఫలములు ఉచితముగా వారు తెచ్చుకొనగల్గు ఈ సౌకర్యములను కలుగ జేయవలెను. ఇట్టిసౌకర్యములు వారికి పూర్వము ఉండెడివి. వానిని తిరిగి అమలుపరచవలెను. మద్రాసు మంత్రివర్గము యీ విషయములలో శ్రద్ధవహింపగోరెదను.

ప్రపంచ పరిస్థితులు.

ఇటలీలో ఫాసిస్టు ప్రబోధము.

ఇటలీలో పిల్లలకు ఉగ్గుపాలతోకూడా ఫాసిస్టు సిద్ధాంతాలను కలిగింపచేయుటకు ప్రయత్నం జరుగుచున్నది. ఇకమీదట పాఠశాలలలోనే విద్యార్థులకు భోజనము పెట్టబడును. బాలీరవారు తప్ప మిగినవారందరును భోజనమునకు దెబ్బుకట్టవలయును. భోజనమునకు పూర్వము ఇంతకు ముందు చేయుచుండిన ప్రార్థనలు మాన్పి క్రింద కనుపరచిన క్రొత్త ప్రార్థన చెప్పబడుచున్నది. దీనివలన ఫాసిస్టు ప్రచారమునకు ఎటుల ప్రయత్నములు జరుగుచున్నది వూహించుకొనవచ్చును.

ప్రార్థన.

"స్వామీ! నేను ఆరోగ్యముగను బలముగను ఉండుటకొరకు నీవు వొసంగినదానికి నేను చాల కృతజ్ఞుడను. ఓ భగవంతుడా! ఫాసిస్టు ఇటలీని మరింత బలపరచుటకొరకు ముసోలినిగారికి చిరాయువును ప్రసాదించి వారికేవిధమగు ప్రమాదము కలుగకుండ సదా వారిని కాపాడుచుండుము."

* * *

చియాంగుకైషక్ సతి ప్రకటన.

జైపానువారు శాంతిని కోరుచున్నారేగాని తమంతటతాముగాని, ఇతర రాజ్యముల ద్వారాగాని తమ స్వాతంత్ర్య హక్కు భంగము కలుగుట్టి రాజీ సంభాషణలకు అంగీకరించము, రహస్యవిధముగ రాజీ సంభాషణలు జరుగుచున్న వను వార్తలు కేవలం నిరాధారములని చియాంగు శేషక్ సతిగారు ప్రకటించిరి.

[illegible]

జమీందారీ విచారణ సంఘ ప్రశ్నావళి.

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘమువారి సమాధానములు.

భూస్వామ్యము.

భూస్వామ్యము రైతులదేనని వేరుగా వాదింప నవసరములేదు. మనదేశ పూర్వచరిత్ర, శాంత్ర దాయములబట్టి చూచిన 1802 లో జరిగిన పెర్మి నెంటు సెటిల్ మెంటులో వివరింపబడిన విషయములబట్టిచూచిన భూస్వామ్యము రైతులదేనని స్పష్టముగా తెలియగలదు. మహమ్మదీయపరిపాలనలో యీస్టు యిండియా కంపెనీ పరిపాలనలో కూడా సర్కారువారు శిస్తువసూలు చేసుకొనుటకు, వారిరేజంట్లుగా రాజభాగమును వసూలు చేయుటకు యీజమీందార్లు నియమింపబడిరి. వీరు మధ్యవర్తులుగా కొంతలాభము పొందుచుండిరి. గాని భూమిపైని యెట్టిహక్కుభుక్తములులేవు ప్రభుత్వమువారి రేజంట్లుగా వారిరాజభాగంను వసూలుచేయుటకు మంచి జమీందార్లకు భూమితోగల సంబంధం లేక అధికారం యేమాత్రం లేదు. భూమిపై భాగముపై రయితులకు పూర్ణమైన హక్కులు నొసంగి, రైతులకే భూభాగము దులని ప్రకటించవలెను. న్యాయము సబబైన న్యాయముతో యీ విషయము పరిశీలించిన, యీనిశాల ప్రదేశము, అడవులు ఛేదించి, గట్టు పుట్టలు సదునుచేసి భూమిసాగు లాయకీగా వొనర్చి పంటపైరులకు అనుకూలరీతిగా మరామత్తులు గావించి భూముల అభివృద్ధికి తోడ్పడిన వ్యవసాయదార్లకే భూస్వామ్యము, ప్రతిపాదించవలెను. యీహక్కు రైతులదేనని చట్టములో ప్రకటింపబడవలెను. లేకున్న వివాదములకు తావిచ్చుటయగును. భూమిపైభాగమునకు రైతులకు పూర్ణమైన హక్కులనొసంగి, భూగర్భస్థమైన ఖనిజములు వగైరాలపై ప్రభుత్వమే సంపూర్ణాధికారము కలిగియుండవలెను. కొందరు జమీందార్లు తమ ముచ్చిలికాలలో నిధినిక్షేపములపై తమకే హక్కులున్నట్లు వ్రాయించుకున్నప్పటికీ అవిచెల్లనేరవు. అంతర్భాగములపై ప్రభుత్వమువారే సర్వాధికారములు గలిగియుండవలెను.

న్యాయమైన సబబైన సిస్తునిర్ణయం.

యెట్టికాటక పరిస్థితులు సంభవించిన యెంత ధరలు తగ్గిపోయినాసరే రైతులకు భారముగా లేకుండా సునాయాసముగా శిస్తుకట్టగలిగే సూత్రముల ననుసరించి శిస్తునిర్ణయము కావలెను. పండీపంటలున్నటిలో మొత్తంనుండి సంగోరు భాగం జమీందార్లు తీసుకొనుపద్ధతి న్యాయమున్న సబబుకాదు. గాన రైతు తనపై విధింపబడిన శిస్తు చెల్లించగలడా లేదా అను విషయమును అనగా రైతుయొక్క ఆర్థికశక్తి, పరిస్థితులు గమనించి వ్యవసాయ భూమియొక్క సారము నీరసములు దానికిగల నీటివసతులు ఆలోచించి, న్యాయముయు సబబైన శిస్తులు నిర్ణయము జరుగవలెను. వ్యవసాయపు ఖర్చులు, అనగా విత్తనములు, ఎరువులు, గాలు, కోతకూలీలు, మంచాయినాత్తు పంటపండినను, యెండినను ముందుమదింపు వెట్టవీలులేదు. యిదిగాక వ్యవసాయదారుడు తన కుటుంబము, తన పశువులను పోషించుకోవలసియున్నది. గాన పైవ్యవసాయపు మదింపులున్న వ్యవసాయక భూమిని కష్టపడు వ్యవసాయక పశువులు కుటుంబము, కాయకష్టమునకు తగినకూలి గిట్టుబాటుకాగా మిగిలిన నికర ఆదాయములో కొంత భాగం జమీందార్లు శిస్తుగా వుంచుకొన్నట్లు శాసించవలెను. ప్రస్తుతము గవర్నమెంటు రైతు వారీప్రాంతములలో కూడా న్యాయమైన సూత్రముల ననుసరించి శిస్తు విధానము జరుగడములేదు. అవి కూడా చాలావరకు తగ్గింపబడవలసియున్నవి. యెట్టి న్యాయసమ్మతమైన సూత్రములు పాటింపక నిరంకుశముగా విధింపబడిన దుర్భరమైన జమీందారీ నగదుశిస్తులు, కుత్తగల్లా రాజభాగములు తిరిగి రేడు పునర్విమర్శనగావించి రైతువారి ప్రాంతములలో నుండే రేట్లుకు మించకుండా శిస్తు నిర్ణయము గావింపవలెను. తరచుగా రైతువారీలో శాశ్వతముగా శిస్తు తగ్గించేటప్పుడు జమీందార్లలో కూడా అదే వర్తింపవలెను. అయితేకొన్ని జమీందారీలలో ఆ దరినున్న గవర్నమెంటు జిరాయితీలకన్న తక్కువశిస్తులు యేర్పడియున్నవి. అట్టి శిస్తులు హెచ్చించుటకు వీలులేకుండా శాసనబద్ధము చేయవలెను. పైపద్ధతుల ననుసరించి శిస్తు నిర్ణయించడములో యే సెటిల్ మెంటు ఆఫీసరు అయిన ఆ ప్రక్కనున్న గవర్నమెంటు రైతువారీ రేట్లకుమించి శిస్తునిర్ణయము గావించినయెడల అట్టి శిస్తు న్యాయమయినది, సబబైనది, చెల్లతగినది కానేరదని చట్టరీతిగా శాసించవలెను.

రెమిషన్ కోరేహక్కు

పంట నష్టముఅయినప్పుడు ధరవరలు తగ్గిపోయినప్పుడు, జమీన్ దార్ల దయాదాక్షిణ్యములపై ఆధారపడవలసిన అవసరములేకుండా చట్టరీత్యా శిస్తు రెమిషన్ అనగా కాపుమాపులు పొందే హక్కులు రైతులకు యివ్వవలెను. 1935 సం॥ రం లో శ్రీమాన్ యస్. జి. పట్నాయిక్ మహాశయుంగారిచే ప్రతిపాదింపబడిన సవరణ చట్టము రైతులకు నిరుపయోగముగానున్నది. శిస్తురెమిషను పొందుటకుముందు సకాలములో క్రమమైన నోటీసు జమీన్ దారులకు యొసంగి కలెక్టరు కోర్టులో దావాచేసి సెటిల్ మెంటు ధరలకంటె చాలావరకు ధరలుతగ్గిపోయినవని రుజువుచేసుకోలేనందువల్ల రైతులకు చాలా కష్టసాధ్యము అందుచేత గ్రామవుద్యోగస్తులు లేదా పంచాయితీల క్రింద రివిన్యూపరిపాలన వర్గీయుదల, వారి సిఫారసుపైని, రెమిషను పొందేహక్కు రైతుకు చట్టరీత్యా నొసంగవలెను.

శిస్తు శాశ్వత సెటిలుమెంటు

ప్రతి జమీన్ దారీలో శిస్తుయొక్క రేటుగాని లేక పంటలోపాలుగాని యెంతవుండవలెనో పై సూత్రముల ననుసరించి సెటిలుమెంటు ఆఫీసరు ద్వారా శాశ్వతముగా నిర్ణయించవలెను. అవసరము వచ్చినప్పుడెల్ల శిస్తులు నిర్ణయించడం లేక హెచ్చించే అధికారం యేవుద్యోగికిగాని కోర్టుకుగాని యివ్వకూడదు. యిరువది సం॥ రం ల కొకమారి శిస్తు హెచ్చించుటకు గల అధికారము జమీన్ దార్లనుండి తొలగించవలెను. శాశ్వతశిస్తు నిర్ణయము అన్ని జమీన్ దారీలలో గావించవలెను.

రాష్ట్ర ప్రభుత్వమువారు యేజమీన్ దారీలోనైన న్యాయవిరుద్ధముగు శిస్తులుకలవని కనిపెట్టినప్పుడు మామూలు పరిపాలనాధర్మముగా తమంతట తామే తమ సెటలుమెంటు ఆఫీసరుద్వారా శిస్తులు తగ్గింపజేసే రివిజన్ అధికారము ప్రభుత్వము వుంచుకోవడము చాలా అవసరము. కారణమేమనగా సెటలుమెంటుఆఫీసర్లు న్యాయసమ్మతమైన సూత్రములు అనుసరింపక దుర్భరమైన నగదుశిస్తులను విధించుచున్నారు. అందుచే అట్టిశిస్తులు రద్దుచేసి పునర్విమర్శన గావించి, తగ్గించుటకు రివిజన్అధికారం ప్రభుత్వమునకు వుండుట చాలా అవసరము.

జప్తుఅధికారం

జమీన్ దార్లకు ప్రస్తుతంవున్న చరాస్తి నిలవ పైరుపంటలు పాలుసాలుబకాయి శిస్తుల వసూలు కొరకు జప్తుచేసే అధికారం తొలగించవలెను. అనేక యెస్టేట్లులో అనవసరముగా కఠినచర్యలవలంబించి రైతులహింసించుచున్నారు. తమకు వ్యతిరేకులగానున్న రైతులను సాధించుటకు జమీన్ దార్లపై అధికారమును దుర్వినియోగము గావించుచున్నారు. శిక్షాపైకముకొరకు రైతులపై వారెంటులు కూడా అమలు జరుపుచున్నారు యీ అధికారములు పూర్తిగా తొలగించి బాకీపడిన మొత్తమునకు తగినంత భూమిజప్తుచేసుకొని అమ్ముకొనుటకు మాత్రం జమీన్ దారునకు అధికారము వుండవచ్చును. యీ 50 ఏండ్ల కబ్జా వర్షామిగల రైతులను భూమినుండి తొలగించే యెట్టిచర్యలను జమీన్ దార్లు జరిపించకూడదు. శిస్తువసూలుచేసే అధికారము జమీన్ దారీలలో కూడా పంచాయితీల కొసంగి వారిచే వసూలు చేయుటకు అవసరమైన అధికారములు వుండవలెను. గ్రామోద్యోగులు పంచాయితీలకు లోబడి శిస్తువసూలు చేయుచుండవలెను.

నీటివసతులు—సరఫరా

పల్లంశిస్తు చెల్లించే ప్రతిరైతుకు జమీన్ దారువల్ల నీటిసప్లయిపొందేహక్కు స్వతఃసిద్ధముగా నున్నది. పర్లపుపైరుకు నీరుసప్లయి చేయవలసిన బాధ్యత జమీన్ దారుపైనున్నది. యేజమీన్ దారును తాను నీటిసప్లయి చేయలేకున్న కారణంచేత మెట్టపైరుసాగు చేసుకోవని రైతుని నిర్బంధించుటకు యెట్టిహక్కులేదు. దర్మిలా కోర్టుతీర్పులలో అన్యాయపు వాదంబడిక ద్వారా రైతుహక్కు యేర్పడినట్లు అంగీకరించియున్నారు. అయినను జమీన్ దార్లు జలాశయములు విధిగా మరామత్తు జరిగించక, చెరువుగర్భములు పట్టాలకొసంగుచు నజరానాలు తీసికొని రైతులకు అపారమైన హాని కలిగించుచున్నారు. యీరీతిగా చెరువుగర్భములు పట్టాల కొసంగినందువల్ల జలాశయములందు భూములకు తగినంత నీరువుండకపోవడమున్న మరామత్తులు లేనందువల్ల చెరువులు మెట్టలుచేసి భూములకు సరియైన నీరుసప్లయి కాకుండా పంటకు నష్టంకలుగుచున్నది. గావున జలాశయములపై జమీన్ దార్లకుగల హక్కును పూర్తిగా తొలగించి పంచాయితీల వశమొనర్చుటకుగాని పి. డబ్ల్యు. డి. లేదా యిరిగేషన్ డిపార్టుమెంట్లుద్వారా మరామత్తులు యెప్పటికప్పుడు జరిగించే యేర్పాట్లు చేయించవలెను. పంచాయితీలకుగాని, గవర్నమెంటుకు గాని యీజలాశయములు వశమొనర్చుటకు ముందు జమీన్ దారే పూర్తి మరామత్తులుగావించి మంచి స్థితిలో అప్పగించవలెను. ఆతర్వాత యేపేటా అవసరమయిన మరమత్తులు గావించుటకుగాను జమీన్ దారు ఆదాయమునుండి శేషకమున్యాండు పెన్షనుతోసహా ఆదాయములో రు 1-కి 0-2-0 చొ॥ గవర్నమెంటువారు వసూలుచేసిన ప్రత్యేక నీటిసరఫరానిధి యేర్పరచి పంచాయితీలద్వారా మరామత్తులువిధిగా జరిగించేట్టు, యేర్పాటు చేయించవలెను, నీటిపంపామణి అధికారం కూడా పంచాయితీల వశమైయుండవలెను.

సర్వే సెటలుమెంటు

అన్ని జమీన్ దారీలు విధిగా గవర్నమెంటు వారే సర్వేజరిగించి రైతుల హక్కులు రికార్డు చేయించి వాటికి సరియైనవకలు యేపట్టాదారుకు సంబంధించినది వుచితముగానే యివ్వవలెను. పట్టాదారు అనుభవమందున్న భూమి తా॥ ఫీల్డు ప్లానుకూడా వుచితముగానే యివ్వవలెను. ఈ సర్వేజరిగినప్పుడు ప్రతిగ్రామంలో పాటించి కట్టుబెట్టలనుసరించివుండవలసిన సాముదాయక భూములు, పోరంబోకులు, కర్రభూములు గ్రామకంఠములు, గోర్రలహదార్లు, పశువులబీళ్లు, కొండలు, బెట్టలు, గుట్టలు వగైరా చెరువుగర్భములు లెఖ్కా ప్రకారంలో వుండవలసినంత వున్నవా లేవా అని విచారించి, లేనప్పుడు, తిరిగి అవసరమైతే అనుభవదార్లకు కాంపెన్ సేషను యిప్పించి సాముదాయిక అవసరములకు కావలసినంత ప్రత్యేకించి వుంచవలెను. పల్లపుభూములు సర్వేచేసినప్పుడు మెరకల్లు, నీటిపైరులు మినహాయించి

ప్రెసిడెన్సి ప్రావిడెంటు

అండ్ జనరల్ ఇన్స్యూరెన్సు కంపెని, లిమిటెడ్.

(హెడ్ ఆఫీసు : బొంబాయి — స్థాపితము 1924)

జీవిత ఆదాయం	సంవత్సర ఆదాయం
రు 8,00,000	రు 2,50,000

జారీచేసిన పట్టాలు 40,000.

చెల్లించిన క్లెయిములు రు 50,000 మించివున్నవి.

మెడికల్ సర్టిఫికేటు లేదు. అందరును భీమా చేయవచ్చును.

రు 450, రు 250 ల పాలసీలకు నెల 1-కి ప్రీమియం రు 2, 1.

నమ్మకమైనట్టియు, చురుకైనట్టియు ఏజెంట్లు కావలెను.

బ్రాంచి ఆఫీసు:— యిన్ స్పెక్టరు, 466 రంగనాయకులపేట, నెల్లూరు.

సూపరింటెండెంటు, "స్వస్తిక" ఇబ్రహీం కాలనీ, ఎగ్మూరు, మద్రాసు.

కవులుదార్లకు వుండవలసిన హోదా

జమీన్దారీ రైతులకు కవులుదార్లుగావున్న వ్యవసాయదార్లకు, వుండవలసిన లాప్రకారమయిన హోదా ప్రస్తుత విచారణలో నిర్ణయింపవలసిన విషయముకాదు. ప్రభుత్వము సమగ్రముగా ల్యాండురివిన్యూపద్ధతి, జమీన్దారీ యినాందారి, రైతువారి ప్రాంతము అంతటా ఒకే విధానము ననుసరించి నప్పుడు ఆయా ప్రాంతములోగల కవులుదార్లకు, పట్టాదార్లకు లాప్రకారం వుండవలసినహోదా నిర్ణయించుటకు సాధ్యమయి యుండును. ప్రత్యేకముగా ఒక్క జమీన్దారీ రైతుల క్రిందగల కవులుదార్లకు మాత్రముగా యెట్టి హక్కులు యొసంగుటకు సాధ్యపడదు. వీరి విషయమైయున్నా, వ్యవసాయకూలీల విషయమైయున్నా, ప్రత్యేకముగా విచారణజరిపి, వారి హక్కుల లాప్రకారం వారిహోదా, నిర్ణయించవలెను. అట్లు ప్రభుత్వము జరిగించనప్పుడు, జమీన్దారీ రైతులు వారి క్రిందనున్న కవులుదార్లపట్ల న్యాయముగాను, సహృదయభావముతో మెలంగుచుండుటకు సందియము లేదు. కవులుదార్లను భూములనుండి తొలగించకుండా వుంచే లాగున, అసలు పట్టాదారుకు చెల్లించవలసిన శిస్తు లేక గుత్త భాగం సదుపాయముగా సవరించుటకు, అవకాశములు అప్పుడు యేర్పడగలవు.

రివిన్యూబోర్డు అధికారము

యెస్టేటుల్యాండుఆక్టు క్రిందవచ్చే తగాయిదాలలో అపీల్లు లేక రివిజన్ ఆఖరు అధికారం, ప్రస్తుతమున్నట్లు రివిన్యూబోర్డువారి చేతులలో కేవలముండరాదు. అవసరమయితే రివిన్యూబోర్డును రద్దుపరచడం మంచిది. రాష్ట్రీయ స్వాతంత్ర్యముగల రాజ్యాంగ విధానములలో ప్రజలకు, ప్రభుత్వము బాధ్యతతో ప్రవర్తింపగలదు. ప్రజల కష్టసుఖములు రైతుల స్థితిగతులను గమనించి ప్రభుత్వము న్యాయమొసంగుటకు యెట్టి సందియము లేదు. గనుక అపీలు రివిజన్ అధికారములు రాష్ట్రప్రభుత్వమునకే వుండవలెను.

సంచార న్యాయస్థానాలు

జమీన్దార్లకు రైతులకు మధ్యకలిగే వివాదములు పరిష్కరించుటకు ప్రత్యేకసంచార న్యాయస్థానములు నెలకొల్పుట చాలా అవసరము. అందు రైతు సంఘములకు తగినంత ప్రాతినిధ్యము నొసంగవలెను. అట్టి న్యాయస్థానములపై జ్యుడిషియల్ వుద్యోగస్తులు అధ్యక్షతవహించవలెను. రైతులకు అనవసర వ్యయప్రయాసములు లేకుండా సులువుగా తమ గ్రామములకు సమీపముగానే న్యాయములభించే యేర్పాట్లు యీ సంచార న్యాయస్థానము నెలకొల్పి గావించవలెను.

భూమి ఆక్రమణ

భూమిని ఆక్రమించుకున్న రైతులను తొలగించుటకు జమీన్దారుకు యెట్టి అధికారముండ కూడదు. గవర్నమెంటు దరఖాస్తురూల్సు ననుసరించి రైతులకు పట్టాలు నొసంగవలెను. బీలం భూములు ఆక్రమించేసే సందర్భములో పాత రైతులకున్న బంజరుభూములు ఆక్రమించేయు సందర్భములో భూములు లేని రైతులకు ప్రథమమున హక్కులుండవలెను. సజరాన పాతబంజరు స్వంతసేరి, కటాకరాయితీ సంజ్ఞక్రింద యే భూమి వుండకూడదు. అన్ని భూములు జిరాయితీ భూములుగా పరిగణించవలెను. ప్రస్తుతం మొదటి ఆక్రమణలోని భూములున్న దరఖాస్తురూల్సు ననుసరించి వారికే పట్టాలు నొసంగవలెను.

యినాం భూములు.

జమీన్దార్లకు యినాందార్లు చెల్లించవలసిన కోడిశేక కట్టుబడి కమాలుచేయుటకు ప్రస్తుతమున్న లాను సవరణచేయవలెను. ప్రస్తుతం యినాందార్లు హక్కు అనుభవములోనున్న భూమి పరిమితిని అనుసరించి నామమాత్రపు పంపకము చేసి యెవరివల్ల యెంతరావలెనో వారివల్లను ఆయా మొత్తములు కమాలు చేసుకోవలెనుగాని, అందరివల్ల రావలసిన మొత్తము యేవరొకరిపైనను దావాచేసి డిక్రీలని కమాలుచేసే అధికారము జమీందార్లకు ఉండరాదు. జమీందారీలలోనున్న జేవాదాయం మొఖసా, దర్మిలా యినాం రైతులకు సాగుహక్కు లొసగవలెను.

ఇతర విషయములు.

పట్టా ట్రాన్స్ఫర్లు క్రయందారుడు క్రయంపొందినవాడు దరఖాస్తు పెట్టిన వెంటనేవిధిగా పట్టా ట్రాన్స్ఫరు చేయవలెను. జాయింటు పట్టాలు ప్రస్తుతమున్న హక్కు అనుభవములు బట్టి శిస్తులు కమాలు చేసుకోవలెనేగాని అంత మొత్తం ఒక్క పట్టాదారువద్ద కమాలు చేయకూడదు. పాత బకాయి శిస్తులు మాత్రముగా క్రయము పొందిన వారివద్ద కమాలు చేయకూడదు.

యెస్టేటు ల్యాండుఆక్టు రాక పూర్వము, వచ్చిన తరువాత భూములలోగల చెట్లహక్కు రైతులకు సంక్రమించవలెను. ఈయిందునుగురించి యిదివరలో జరిగిన వొడంబడికలు చెల్లకూడదు. గ్రామాభివృద్ధికై జమీన్దారు తనఆదాయము నుండి రు 1 కి రు 0-4-0 పంచాయితీల కొసంగవలెను.

రైతు సంఘములను జమీందార్లు ప్రభుత్వము రికగ్నయిజు చేయవలెను. చట్టరీత్యా రైతుల పక్షమున రిప్రజంటేటివు దావాలు వేయుటకును వాదించుటకును చట్టరీత్యా అధికార మొసంగవలెను. అట్టిదావా తీర్పులవల్ల లభ్యమయ్యే ప్రయోజనము అందరి రైతులకు వర్తించవలెను.

జమీందారీ పద్ధతి రద్దుకావాలి.

మా రైతుసంఘాల ఆశయము ప్రకారం జమీందారి పద్ధతి రద్దుచేయుండాలి. ఈజమీందారీ పద్ధతి వల్ల దేశానికిగాని, రైతులకు యితర ప్రజాసామాన్యమునకు యేవిధమయిన లాభము ప్రయోజనములేదు సరికదా జమీందారులు మరింత దుర్వ్యాపారులైయే ఈ క్లేశములతో యీ పద్ధతి కొందరు నెలకొల్పిరో దానిని భంగపరచుచున్నారు. గాన, యీపద్ధతి రద్దుచేయడం, ప్రజాక్షేమము కొరకు చాలా అవసరం, ఇట్టి కాశములవల్ల ప్రత్యేకవ్యక్తులకు స్వంత ఆస్తులపై హక్కుభుక్తములు తొలగించి యితరులకు యీహక్కులు చెందకేయుట యనునియు అనాదిసిద్ధమయినపూర్వసాంప్రదాయములు మూలవిచ్ఛేద మొనర్చుటయనియు, వాదించక తీరదు.

గాని యీ జమీందారీల పుట్టుపూర్వోత్తరాలు పరిశీలించి చూచితే, మహమ్మదీయరాజుల క్రిందనైతేనేమి ఆ తరువాత ఆంగ్లేయ పరిపాలన క్రిందనైతేనేమి వీరికిగల హోదాచూస్తే వీరికి యెట్టి రాజ్యాధికారములు భూస్వామ్యపుహక్కులు లేవనియు, వీరు కేవలము ఆయాప్రభుత్వముల తరపున శిస్తులు వసూలుచేసి కొంత లాభము పొందుతూయున్న మధ్యవర్తులు యిలాగాదర్లని స్పష్టముగా 1802 లో జరిగిన పెర్మనెంటు సెటల్మెంటు షరతులలో తెలియగలదు.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.
బెజవాడ.

ఆఫ్రికాలో నల్లవారిని కొట్టుటకు తోలుకొరడాలను పోలీసువారు వుపయోగించుచున్నారు.

* * *

దక్షిణఆఫ్రికాలో 10 సం॥ లో 33 వేల విశేషజ్ఞులు నివాసమేర్పరచుకొనిరి. ఇంగ్లాండు నుండివచ్చినవారు 1089 మందిమాత్రమే.




జీరకభార్

అజీర్ణం, అరుచి, వాంతులు, శూల, జ్వరం, కలతిరుగుట, నోట నీరూరుట, పైత్యవికారముల తక్షణం నిలుపును, వైద్యులచే పాకర్ధ గాంచినది రుచిగానుండును. వెల రు 0-4-0.

జీరకభార్ ఆఫీసు, తిరుపతి.

అన్ని మందులషాపులలో దొరకును.

మదన కామేశ్వర లేహ్యం



ఇది పిక్కిలి వీర్య వృద్ధిని, బలమును కలిగించుటలో యుత్తమమయినది. మేహము, నిర్బలత, నిస్సత్తువ, శుక్లనష్టము, మొదలగు వాటిని ఖండించి, ధాతుపుష్టిని కలిగించుటలో అమోఘమయినది. 2 డబ్బీలు చాలును.

20 తులములు డబ్బీ రు 1-4-0.

వి. పి. 0-7-0 క్యాటలాగు యుచితం.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

ముసలివారు పడుచువారగుటకు
వీలున్నది!

సందేహము లేదు.
హిమాలయపర్వత
మూలికలు:- బంగారు కస్తూరితో సిద్ధపర్చబడెను. రక్తముశుద్ధిపరచును. సింహబల మొసగును స్త్రీ పురుషుల కానందము కలిగించును. బైరాగీ చిటికీ విషయములు చేరలేదు. గుణములేదన్న డబ్బువాపస్.
30 మాత్రలు ర్పు 8 60 మాత్రలు ర్పు 5.
క్యాటలాగ్ యినాం.

డాక్టర్. ఎ. ఎస్. మూర్తి, చికాకోల్.

"ఉచిత బంగారుంగరాలు"

దిగంబరయోగి వుంగవుని మహామంత్ర శక్తితో నీ వేది కోరినా జయమగునట్లు భూజాదులోనర్చిన 8 జర్మన్ డైమండ్సుతో పొదిగిన వుంగరం నీకంపుగోలది అంపెదము. దానిమహిమలో నీసంతోషమునకు మేరవుండదు.

"ఋషీశ్వరుల మహాత్య" మను పుస్తకమునుపరించు అంపెదను.

ఏ. వి. ఆశ్రమము, చికాకోల్.

ఉచితం! సవా సంజీవి. ఉచితం!!

ఇది కొరుకు చురుకు బట్టంటు సుఖసంకటపు వ్యాధులను పారించుటయేగాక మహాదుష్టవ్రణులను వారించుటలో రామబాణం వంటిది. పోష్టు ఖర్చు 0-2-0 అణా బిళ్లలు పంపవలెను.

యస్. వి. శాస్త్రి అండు కో.,
మాప్పవరం, పెరికేపిపోష్టు.
నెల్లూరు జిల్లా.

శ్రీ రామచంద్ర స్పిన్నింగు మిల్లు యజమానుల దుండగాలు.

ఊటుకూరి నరసింహారావుగారు.

పండలపాకలో గల శ్రీ రామచంద్ర స్పిన్నింగు మిల్లులో సుమారు 400 ల మంది కూలీలు పని చేయుచున్నారు.

మిల్లు యజమానులు కూలీలను తమ అదుపు ఆజ్ఞలలో వుంచుకోవటమేగాదు కూలీల దగ్గరనుంచి డబ్బు యిచ్చేటందుకనే దొంగ ప్రాంసరీనోట్లు వ్రాయించుకున్నారు. ఇది మహా దారుణం, నిరంకుశత్వం, అన్యాయము, పాపము, మోసము.

కూలీలకు కొలతోపాలు లేవు. కూలీలు తయారు చేసిన మాలు తూచి ఆ తూకంప్రకారం కూలీ ఇస్తారు. కాని మాలు తూచేటప్పుడు కూలీలను కాటా దగ్గరకు రానీయరు, శక్తి బలవంతముగ గెంటి వేస్తారు. నోరువిప్పితే విపరీతంగా జరిమానాలు వేస్తారు. కాంగ్రెసుమిల్లులని పేరుబడసిన పండల పాక మిల్లులో కూలీలయెడల ఇటువంటి అన్యాయం యజమానులు చేయటం ఇంటిపేరు కస్తూరివారు ఇంట్లో గబ్బిలాలకంపు అన్నసామెతే దృఢంగా ఋజువుతున్నది.

మిల్లు యజమానులు కూలీల కూలీలోనుంచి రూపాయికి కానీ లేవని పేరుతో కూలీలకు ఎంత మాత్రం ఇష్టంలేకనే జమాలు చేస్తారు. ఈవిధంగా జమాలుచేసినడబ్బు యజమానులు తమ స్వంత కేటీ ఖర్చుక్రింద వాడేస్తారు. కాంగ్రెసుపేరుతో సంపాదించే విపరీతమైనలాభాలు చాలక మిల్లు యజమానులు ఈరొ త్తకూడా ఎత్తుటంవల్ల నిజంగా యజమానులకు ఎంత ఆకలివుంటుందో అని పిస్తుంది.

వెంకటగిరి ఎస్టేటులో ఈఅన్యాయం చూచారా?

—x—

శిస్తుబాకీకి భూమిని రు 1-4-0 లకు రెవిన్యూఇన్‌స్పెక్టరు వేలంలో పాట బెట్టుట.

---

10 సం॥ క్రితము అమ్ముకున్న భూమిని శిస్తుబాకీకి జప్తుచేయుట.

గొల్లపెరుమాళ్లు అనునతను 10 సంవత్సరములపుడు రావూరి చెంచుసుబ్బయ్య కగ్రెగాలకు తనకున్నభూములో ఒకతోటభూమిని అమ్ముకొన్నాడు. ఇతనిపైన రాజా గారు కందుకూరు డిప్టికలెక్టరుగారి కోర్టులో 1924 సం॥లో 216 నెంబరుగల దావావేశారు. ఇతనిభూముల శిస్తు మొత్తం రు 199—2—3. 1936 సం॥లో నె 951 రు గల డిక్రీకి హ్యూవకా పెట్టి 7—1—38 తేదీన చెంచుసుబ్బయ్య కొని వుండిన తోటభూమిని జప్తుచేసి, కోర్టుఅమీనా రాజాగారి రివిన్యూఇన్‌స్పెక్టరు, మాదాలవారిపాలెం కరిణ్ణిపాలెం వేసినారు. ఎవరును పాటపెట్టలేదు. గవర్నమెంటు పాట రు 1-0-0 రాజాగారి రెవిన్యూఇన్‌స్పెక్టరు రు 1-4-0 లకు పాట పెట్టుకొని వెళ్లారు.

—ఒక రైతు.

జొన్నలగడ్డ రామలింగయ్యగారిని కొట్టుట.

వీరులపాడులో భూస్వాముల దౌర్జన్యము

రెండు నెలలక్రిందట వీరులపాడులో వ్యవసాయకూలీలసమ్మె జరిగింది. అప్పుడు ఆంధ్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సంయుక్త కార్యదర్శియు, గ్రామవ్యవసాయకూలీ సంఘాధ్యక్షుడునగు జొన్నలగడ్డ రామలింగయ్యగారు, సుందరామయ్య, నారాయణరావుగార్లు ఇతరపేద రైతుల సహాయంతో ఆసమ్మెను జయప్రదంగా సాగించారు. అప్పటినుండి గ్రామమందలి ధనిక రైతులు వారిపై కార్పణ్యమువహించి వారిని హింసించుటకై అనేకప్రయత్నాలుచేసారు. పత్రికల మూలకంగా అవన్నియు ప్రజలకందరకు తెలిసినవే. ఇదివరలో ఒకపెద్దరైతు తన తోటగడ్డైను కొట్టిగా కూలివాండ్లు కేసుపెట్టిరి. ఆకోపముతో నిన్నసాయంకాలము ఆపిల్లచుట్టమునే మరొకపెద్దరైతు కొట్టగా అవుసరమగుచర్యను గైకొనుటకు వ్యవసాయకూలీ సంఘసభ రాత్రి జరిగెను. అందులో ఈవుదయము కూలీలందరు పనులను మానివేసి వూరేగింపుగా బయలుదేరి జరిగిన దౌర్జన్యాన్నిగూర్చి గ్రామపెద్దలకు నివేదించుకొనుటకు తీర్మానించుకొన్నారు. ఈ సందర్భములోనే రామలింగయ్య, సుందరరామయ్యగార్లు తెల్లవారుఝామున మాలపల్లెవెళ్ళి తిర్గి వస్తూవుండగా సుమారు 20 మంది గ్రామంలోని పెద్ద రైతులు దోరకాసి, వీరిద్దరిమీదపడి చేతులలో వున్న చెంబులతో కొట్టసాగారు. ఇదిచూసి సహాయానికై వెళ్ళిన గ్రామప్రజలు కొంతమంది పరుగెత్తుకొనివచ్చి దెబ్బలుతగులకుండా ఇద్దరిని కవుగలించుకొన్నారు. ఇందుమూలకంగా వాళ్ళకుకూడా దెబ్బలుతగిలినాయి. ఈ గల్లంతులో రామలింగయ్యగారి చేతులోని బాండుబ్యాగును ఎవ్వరో ఎత్తుకపోయారు. తెల్లవారేటప్పటికి ఈవిషయం గ్రామమంతా తెలిసి చాలా కలవరము చెందింది. ఈవిధంగా నిస్సహాయులును, బీదలునగు కూలినాలిజనాన్ని ధనికరైతులు బాధిస్తున్నారు. ఇంకను ముందేమి జరుగనున్నదో తెంటనే కాంగ్రెసుసంఘాలు ఈ విషయములో జోక్యముకల్గించుకొని వ్యవసాయకూలీల కష్ట నివారణ చేయుదురని తలంచుచున్నాను.

నండూరి ప్రసాదరావు
మేనేజరు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం

కృష్ణాజిల్లా రైతు సంఘము.

రైతులకు హెచ్చరిక.

మూడవ అఖిలభారత రైతు మహాసభకు ప్రతినిధులను ఎన్నుకొనుటకు జనవరి 31 వ తేదిలోగా రైతులందరూ రైతుసంఘాలలో సభ్యులుగా చేరవలెను. 18 సం॥ దాటిన ప్రతిరైతూ, కౌలుదారు, వారల కుటుంబములోని ప్రతి స్త్రీ, పురుషుడూ సభ్యుడుగా చేరవచ్చును. సభ్యత్వరుసుము ఒకఅణాకు తగ్గించబడినది. కాంగ్రెసువాదులు, సామ్యవాద సంఘసభ్యులెల్లరు రైతుసంఘములలో విరివిగా సభ్యులను చేర్పించి రైతు ఉద్యమ పుష్టికి తోడ్పడ ప్రార్థన.

సభ్యత్వ దరఖాస్తు పుస్తకములు బెజవాడలో జి. రైతు సంఘకార్యాలయమునకు వ్రాసిన పంపబడును.

సుంకర సూర్యనారాయణ,
ప్రధానకార్యదర్శి.

దివితాలూకా రైతుసంఘం

జమీందారీగ్రామాల రైతులకువిజ్ఞప్తి.

మన ఎస్టేటులోని డెల్టాగ్రామాదులలో జమీందారునకు పంటబోదెలు త్రివ్వించుటకు ప్రత్యేకముగా యకరం 1-కి రూపాయచొప్పున అదనంగా శిస్తులు యిచ్చుచున్నాము. దీని ననుసరించి జమీందారీశిస్తు వసూలుచేయుబడే గ్రామాదులలో పంటబోదెలను, జమీందారునకే త్రవ్వించవలసిన బాధ్యత ఉన్నది. సదరు బాధ్యతను జమీందారుగారు రైతుకూడ బాగుగ త్రవ్వించియుండలేదు. దీనికి నిదర్శనము మన ఎస్టేటులోని కొన్ని గ్రామములలో కొందరు పెద్దలు మాత్రమే అనేక కష్టనష్టములుపడి పంటబోదెలు వారే ముందుగా పెట్టుబడిపెట్టి త్రవ్వించి, ఎస్టేటు అధికారుల యొక్క దయాదాక్షిణ్యములమీద ఆధారపడి వారు ఖర్చుపెట్టిన డబ్బులో కొంతభాగంమాత్రమే తెచ్చుకొనుట సంభవించుచున్నది. కొన్ని గ్రామములలో అసలు పంటబోదెలను త్రవ్వించినందుకు యేమియుయిచ్చుటలేదు. వాటిని గూర్చి అడుగనిలోపం రైతులలోకూడా కలదు. గనుక యీసంవత్సరం మన యెస్టేటులోని డెల్టా గ్రామములలోని రైతులు తమ గ్రామమునకు సంబంధించిన పంటబోదెలు వగైరాలు త్రవ్వించుటకు కొల్తలతోను, గజం 1-కి రేట్లతోను షుమారు ఎంతమొత్తమగునో ఎస్టిమేటుచేయుచు యస్టేటునకు మహాజర్లుపంపుచు ఒకకాపీ దివితాలూకా రైతుసంఘమునకు గూడ ఈ సెలాఖరులోగా తప్పక పంపకోరుచున్నాము.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,
అధ్యక్షుడు.

వీనస్ అస్యూ[…]
లిమిటెడ్ – స్థాపి[…]

ప్రధాన కార్యాల[…]

1 జారీచేసిన పట్టాలు
2 ఇచ్చిన క్లెయిముల మొత్తము
3 సెక్యూరిటీగా గవర్నమెంటుకు చెల్లించిన ధనము
4 శాశ్వతనిధి …
5 ఇంటరిం బోనసు యావజ్జీవి[…] ఎండోమెం[…]

వివరములకు:— సూ[…] 2[…]

ప్రకటన: కె. మునుస్వామి నాయ[…]
ఇన స్పెక్టరుగ[…]

...ంలో తాబేదారులదౌర్జన్యము

—సందూరి ప్రసాదరావు.

కారం చెల్లించని యెడల నీతాలూకు దరాస్తిని జప్తుచేసి లా ప్రకారం అమ్మబడును.

(సం) కొణకంచి వెంకట్రావు.

చింతలపాటి వంశజమీందారు గారి

పవర్ ఆఫ్ అటార్నీహోల్డరు.

తే 13-1-38 ది,

ఈ డిమెండులో 1908,09 ఎక్సెట్రాలాంటు అక్టు ప్రస్తాపనచేయుండిగాని 1936 సవరణ చట్టం పూర్తిగా నిరసింపబడ్డది. సె 78 వ సెక్షన్ అని ఒకసారి వ్రాసి కొట్టివేయబడుటకూడా గమనించదగ్గది. దీనికి కారణం తెలియలేదు. ఎ. లాం అక్టు సవరణచట్టం (1936) సె 77 (ఎ) సెక్షన్ ప్రకారం పట్టా, ముచ్చిలికాలున్నగాని శిస్తులకై జప్తుచేయకూడదు. శిస్తు బకాయిపడ్డ భూములకు పట్టా సన 1846 తో అంతమయింది. తిర్గి ఇవ్వమంటే జమీందారు ఇవ్వలేదు. కాబట్టి 1936 సవరణచట్టం పూర్తిగా నిరాకరించబడ్డది.

ఇంక డిమెండు వతూలునుగూర్చి సముద్దారు రాజారావుగారు వెళ్ళి డిమెండునోటీసును చూపి, సంతకం పెట్టమన్నారు. "పర్యవేక్షించండి, పట్టాలివ్వండి, అట్లాగే శిస్తులిస్తాను" అన్నారు పుల్లయ్యగారు. కాదు, కూడదన్నాడు సముద్దారు. గత్యంతరంలేక సంతకంచేసి పుల్లయ్యగారు నోటీసునందుకున్నారు. అరగంటలో ఇస్తావా, జప్తు చేసారా" అని తొందరపెడుతున్నారు సముద్దారు. "అయ్యా 4 రోజులు వ్యవధిఇప్పించండి అంతా దమ్మిడీలతో చెల్లిస్తాను" అని బ్రతిమాలుకున్నాడు పుల్లయ్యగారు. వినేమిరా వినలేదు సముద్దారు. సరాసరి పశువులసావడిలో కొరబడి కంటికి పదుగా వున్న రెండు పాడిగేదెలను పట్టుకొని, జప్తు చేసావన్నాడు. "ఇవి పాడిగేదెలండీ, మీకు జప్తుకై వేరేఆస్థి చూపిస్తానండీ" అని పుల్లయ్యగారు ఎంత బ్రతిమాలుకున్నా ఆసముద్దారుకు వినిపించలేదు. జప్తుకాగితంపై సంతకం పెట్టమంటాడు పైగా. "ఊళ్ళో మీయిష్టం వచ్చినవారిని జామీనుఇస్తాను, గేదెలను వదలండి" అని పుల్లయ్యగారు ప్రాధేయపడ్డా, అందుకు అవకాశంవున్నా, ఆసముద్దారు శ్రీశ్రీ కొణకంచి వెంకటాద్రిజారావుగారు మాత్రం వినలేదు. "అయితే నేను సంతకంచెయ్యనని" పుల్లయ్యగారు ధైర్యంగా నిరాకరించారు. దానిపై సముద్దారు కర్ణంగారిని సాక్షిసంతకం చెయ్యమన్నారు. "జామీనుమీద వదలుటకు నిరాకరించి జప్తుచేసారు" అని సాక్షిసంతకం చేసారు కర్ణంగారు. ఎంత మోకుబరియైతేనేమి, పాపము పుల్లయ్యగారు సముద్దారుయొక్క దౌర్జన్యానికి అక్రమానికి లొంగిపోవలసివచ్చినది ఆ సముద్దారు వెనుకగల జమీందారు పొంగునుజూచి.

ఈవిధంగా వుంది ముక్త్యాల ప్రభువు ధర్మపరిపాలన! 38 రోజులకు 6రూపాయిల పైన వడ్డీకట్టి, వడ్డీతోసహా అరగంటలో ఇచ్చుకోమన్నన్న జమీందారీపద్ధతిని ఎంతకాలం ప్రజలపై ఈవిధంగా విచ్చలవిడిగా తాండవ మాడనీయుటం? దానికి కష్టజీవులైన రైతులందరూ తమవాక్కులరక్షణార్థమై, తమకోర్కెల సఫలతకొరకై ఏకమై సంఘాల నేర్పరచుకొని సాధ్యమగు అన్నివిధాల ఈ జమీందారీపద్ధతిని, దానికండగా నిల్చిన బ్రిటిష్సామ్రాజ్యాన్ని ఎదుర్కోవాలి. రష్యాలో సాధ్యముకాలేదా జమీందారీ విధానాన్ని రూపుమాపజేసుటం? మనదేశంలో ఎందుకుకాదు?

బొంబాయి రాష్ట్రంలో ఋణ నివారణం.

ఒక సంవత్సరకాలము చిన్నరైతులవద్ద బాకీలు రాబట్టుకొన వీలులేకుండ ఒక వాయిదాబిల్లును, ఋణదాతలందరు రైతునుండి పొందవలెననియు, వడ్డీ తగ్గింపవలెనని ఒకబిల్లును, బొంబాయి శాసనసభలో కాంగ్రెసు మంత్రివర్గమువారు ప్రవేశ పెట్టిరి.

ఋణవాయిదా బిల్లు.

మాగాణిభూమిఅయిన 6 యకరములు, అట్టి దికానిచో 6 యకరములు లేక అంతకన్న తక్కువ భూమికలిగిన చిన్నరైతులకు మాత్రమే ఈబిల్లు వర్తించును. ఈబిల్లు 1939 మార్చి 31 తేదివరకు చట్టముగా అమలులోనుండును. కోర్టువారి తీర్పు ప్రకారం రైతులవద్దనుండి బాకీ రాబట్టుకొనుటకై భూమిని అమ్మించవలెనని, పైనతెలిపిన చిన్నరైతులపై దావాలు ఈబిల్లు చట్టమగునాటికి పరిష్కారము గాకున్నను, ఈబిల్లు చట్టమైనతర్వాత కొనిరాబడినను 1939 మార్చి 31 వ తేదివరకు అగలసియుండును. కలెక్టరు అనుమతిపైనగాని భూమి చేతులు మారుటకు వీలుండదు.

30—6—38 తేది వరకు కౌలుదారునిగా అంగీకరించుచో ఆతనిభూమినుండి వెళ్లగొట్టుటకు వీలుండదు.

వడ్డీని గురించిన నిబంధనలు.

అసలుకన్న అధికముగ వడ్డీ చెల్లించినచో ఋణదాత కింకేమియు ఈబిల్లుప్రకారము యివ్వనక్కరలేదు. తాకట్టుగల బాకీలపై 100 కి 9 కన్న ఎక్కువవడ్డీయు, తాకట్టులేని బాకీలపై 100 కి 12 కన్న ఎక్కువవడ్డీ పుచ్చుకొనరాదు.

జమీందారుల-రైతుల సంఘర్షణ.

సంయుక్తరాష్ట్రంలో పుట్రా గ్రామమందు కంట్రాక్టు ప్రకారము రైతులు జమీందారులకు శిస్తుక్రింద ధాన్యము నిచ్చుచుండిరి. ఈ సంవత్సరమున రొఖము నిచ్చెదమనగా జమీందారులు నిరాకరించిరి. 12 తేదిన 100 మంది రైతులు ఖల్యానలో ధాన్యపు కొట్టును దోచుకొని 1000 మణుగుల ధాన్యమును తీసుకొనివెళ్లిరి. జమీందారులు ప్రతిఘటించగా యిరువురిమధ్య సంఘర్షణజరిగి దెబ్బలు తగిలినవి.

* * *

పూర్ణ, హాసనుగంజ తాలూకాలలో జమీందారుల మంగళాలు క్షౌరము చేయుటలేదు. ప్రజలందరును వారిని బహిష్కరించిరి. ఇందువలన విరోధములు చాల అధికమగుటచేత, రెండు పార్టీలవారును ప్రధానమంత్రి సహాయమును కోరిరి.

* * *

గుజరాతులో కథియవాడులో పలిటానా సంస్థానములో భూమిశిస్తులచాల అధికము చేయబడెనని మోతి చేరోడియా గ్రామస్థులు, పురుషులును, స్త్రీలును, బిడ్డలును, వృద్ధులునుగూడ పలిటానా వెళ్ళి సంస్థానాధిపతి మేడవద్ద కూర్చుండి గోలపెట్టుచున్నారు. పుర[illegible] సంస్థానాధిపతితో మాట్లాడి ఫిర్యాదు [illegible]నుగూర్చి విచారణచేయుట కొక సంఘమేర్పడబడెను. వారికమూలకముగా వాగ్దానము చేయవలెనని ప్రజలుకోరిరి. అందుకు సంఘమువారు అంగీకరింపలేదు. ఆ గ్రామాధికారులు రాజీనామానిచ్చిరి. గ్రామస్థులొక సంఘమును నేర్పరచిరి. సంస్థానమువారు ప్రజలనాయకులలో ముగ్గురిని అరెస్టుచేసి సంస్థానమునుండి వెడలగొట్టిరి.

* * *

మాన్సా సంస్థానమున ప్రజలు పన్నులను చెల్లించుటలేదు. పురుషులును, స్త్రీలును, ఉత్తరువులను ఉల్లంఘించుచున్నారు.

పక్షవాతానికి అమోఘమైనమందు.

ఈమందు 100 సం॥లుగా మా పెద్దలువాడి గుణాన్ని పొందిరి—
ఎంతతీవ్రమైన పక్షవాతంలోనైనా ఆశ్చర్యకరంగా గుణమిచ్చును—
మా అనుభవంలో 100 కి 90 కేసులు గుణమిచ్చినవి—
మిగతవివరాలు ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా—

వారం మందు రు 5.

—బొమ్మా కేశవులు.
పక్షవాత స్పెషలిస్టు,
సంతపేట, నెల్లూరు.

స్టౌ బీడీ



ఒకసారి కాల్చి చూడండి

చందాదారులకు:

కోస్తా తాలూకా చందా దారులకు మాయేజంటు ద్వారా చెల్లించవలెను. వారి పేరుగా రసీదు పొందగలరు.

కోస్తాసులో:

ఆంధ్రపత్రిక యేజంటు శ్రీ కుక్క లి వెంకట సుబ్బయ్యగారి కడ్డ మా పత్రికలు దొరుకును.

— మేనేజరు.

జమీన్ రైతు

21—1—38.

జమీందారీ విచారణ.

జమీందారీ విచారణ సంఘం వారు ప్రకాశంపంతులవారి అధ్వర్యాన 7 తేదినుండి 12 తేదివరకు విశాఖ పట్టణములోను 16 తేదినుండి 22 తేది వరకు రాజమండ్రిలోను విచారణ సాగించిరి.

ఈస్టిండియా కంపెనీవారు 135 సం॥ లనాడు నేల్లూరెలను తోడేళ్లకప్పగించినట్లు జమీన్ రైతులను జమీందారుల కప్పగించిరి. గడచిన 1½ శతాబ్దంలోను జమీందారులు రైతులను పెట్టిన బాధలు, వేదనలు, చిక్కులు, రామ! రామ!! ఏమి చెప్పగలము?

అహల్యాశాప విమోచనానికి శ్రీరామచంద్రుడు అవతరించినట్లు ఇన్నిసంవత్సరాలకు కాంగ్రెసుపేరుతో ఏమి నాయనా నీకష్టసుఖాలు అని అడుగడానికి రైతుగుడిసెలవద్దకు చనుదెంచిన యీకమిటీవారికి హృదయపూర్వక వందనాలు.

ఈ 1½ శతాబ్దంలో ఎన్నిసాంమ్రాజ్యాలు అడుగంటినవి? ఎందరు చక్ర[illegible] ఎందరురాజులు రూపుమాసి[illegible]? ఎన్ని దేశాలు స్వాతంత్రం [illegible]దించినవి? ఎన్ని దేశాల్లో జమీందారీ పద్ధతినే నిర్మూలించిరి?

[illegible]ని యీ బానిసదేశంలో మాత్రం [illegible]ర్మమో? జమీన్ రైతులకు ప్రవెలుగు ప్రసరింపనియ్యక, వాసన [illegible]ట్టి అధోలోకంలో త్రోసి ఆనాటి[illegible]నాడు దుర్భరదరిద్రాంబుధిలో త్రోసి వేయబడ్డ ఉదంతం ఒకమాటు తలచుకొంటే గుండెలు జలదరిస్తవి.

జమీన్ రైతుల కష్టాలనూర్చి విచారిస్తారని గాలిలో వినవచ్చినంతనే ఏ మహాదరణ్యాల్లోనో? ఏ పర్వతము మహా[illegible]న్నతారణ్యాదనో ఏడ్లు పూజ్ఞలుగా చింతగింజల అంబలితో ఉపిరిబట్టుకొనున్న ఆ కోయ, వల్మీక, సవర జాతులన్నీ తండోపతండములుగా వందల వందలమైళ్లు కాలినడకతోవచ్చి తమ కష్టాల నివేదించి కన్నీరుగార్చిపోయినవి.

18 తేదినాడు రంగాగారి అధ్వర్యాన అయిదారువేల రైతులు రైతురక్షణ యాత్రా సందర్భమున రాజమండ్రిలో విచారణసంఘాన్ని దరిసి రైతులరిమెమోరాండాన్ని సమర్పించారు. ఆ ప్రజాసముద్రంలోనుండి ఎవరన్నావచ్చి తమకష్టసుఖాలు చెప్పుకోమని కమిటీఅధ్యక్షులు కోరినప్పుడు పోలవరం ఏజెన్సీభాగాల్లోనుండి వచ్చిన అబోజ్జదొర (కోయజాతి) మొదలగువారు చెప్పుకొన్న కష్టాలు ప్రకృతిగర్భాన్ని చించివేసినవి. గంగోలు ఎస్టేటునుండి వచ్చిన ఆ దిక్కుమాలిన వైశ్యవితంతువు కార్యూమ్మరులక్ష్మీకాంతమ్మ తనహృదయాన్ని చింపి పంతులకాళ్ల ముందువేసింది. పాపం! ఆదరిద్రురాలి మొర ప్రకాశంపంతులవారినేగాదు ఆ వెలమదొర మీర్జాపురం రాజాసాహెబులవారి హృదయాన్నిగూడ ద్రవింపచేసింది. జమీందారుకు భయంకరమైన అడవిలోకి ఒంటరిపాటున పిలుపించి ఆమెభూముల నిర్బంధంగా వ్రాయించుకొని అంటుమామిడితోట వేసుకున్నాడట.

జమీందారీల దారుణ పరిపాలన క్రింద ఎన్నికుటుంబాల దీపాలు ఆరిపోయినవో? ఎన్ని ఆస్తిపాస్తులు కబళింపబడ్డవో? ఎన్నికుటుంబాలవారు దేశాంతర గతులైరో? ఎంతమంది మంగళ సూత్రాలు వేలాలుబడ్డవో? ఎంతమంది ఇల్లాండ్ర నల్లబూసలచేరులు తెగిపడ్డవో ఎవడికెరుక?

ఆస్తిపాస్తులేమిటి? భర్తలకౌగిళ్లలో ముగ్ధలైయున్న బాలికామణుల నెందరనో తమ భర్తలఎదుట బలాత్కారంగా రాజనగళ్లకు కొంపోయిన దుర్భర చరితలమందు తెక్కన యీ క్షుద్రవిషయాలులెక్కా? డొక్కా?

ఇట్టి మహాదారుణవిషయాలు కాలగర్భంలో ఎన్నోజీర్ణించిపోయినవి. ఈ కమిటీ జరిగిపోయిన మహాదారుణాపకారాలకు ప్రతీకారం యిప్పించలేదు; యీ పెనుభూతాల నిర్మూలం చేయలేదు. కాని మున్ముందు యిట్టిఘోరాలు జరగకుండా చేయడానికి మాత్రం అవకాశం [illegible].

[illegible]లు కొనఊపిరితో గుటకలు [illegible]న్నారు పచ్చపైరుపై దృష్టులు [illegible]. కావున శుభస్యశీఘ్రం అన్నారు. [illegible]రలో సిలు[illegible] అంత తొందరలో యీ మహాపతితుల కార్యాన్ని నిర్వహించవలెనని మాకోరిక. కమిటీవారు

కాంగ్రెసు ఎలెక్ష[illegible]

[illegible]

శ్రీ భోగరాజ వరునకు [illegible]
లాభా లాభాది నిధి [illegible]
ద్యో భావ చకితునకు [illegible]
ద్యా భాస్వ న్నిరూధి [illegible]

ఇనిహూర్యా రెన్న విధాతక[illegible]
ఘనతర ఆంధ్రోద్యమ[illegible]
ధనపాలనాది కార్యా[illegible]
చణునకు పట్టాభి రాజ[illegible]

ఎన్నికకార్య విధానము [illegible]
ల న్నయ కోవిదుడు బ్ర[illegible]
తిన్నగ నిడి వెలి దొలగి[illegible]
సన్నుత పాత్రునకు భీమ[illegible]

అభ్యుదయ పంపరాభి వృద్ధిగా [illegible] గమ్మత్"ను మహా ప్రబంధమునకు [illegible] "దుర్గానర్సరీ" ప్రాంతారణ్య ప్రదేశంజ[illegible] రహస్య విధాన విమర్శకాగ్రేసర క్రమ[illegible] రథచోదక, ఈస్టుకృష్ణా రాచకీయ శక[illegible] భూమణంగారు- నిరంతర అంగలూరు ప[illegible] నాలోచనాపరతంత్ర, బౌద్ధవాఙ్మయబ్ర[illegible] ప్రవాహోపన్యాస విన్యాస విలాస, [illegible] ఖ్యుం డిట్లని చెప్పందొడంగె—

కాంగ్రెసువారు ఒకవేళ ఎంత చండాలం చేసినా? ఎంత దుంధకొంటంచేసినా? దాన్ని సైట పెట్టటం, విమర్శించడం, అత్యంత పాపహేతు వంటారు కాంగ్రెసు దొరలు.

అదిగాదుబాబూ! కాంగ్రెసు కుండెదంతా నైతికబలమేకదా? ఆశాస్త జారిపోతే బొబ్బిలి సంస్థానాధిపతి మన్నే సుల్తాన్ గారిపక్షం పడిపోయినట్టే యీ సంస్థాగూడా పడిపోదా? అందుకోసమే గాంధిగారు నాకు క్వాలిటీకావాలె గాని క్వాంటిటీ అవసరంలేదు బాబో! అనిమొత్తుకుంటున్నారు. కాబట్టి కాంగ్రెసులో జరిగేచండాలాన్నంతా కడిగిపారబోసి పుణ్యాహవాచనం చేయించడం బాగండీ! అనికేకంటున్నాను. ఇదీ! మాఉభయులమధ్య వివాదగ్రస్తమయిన మహాదార్తవిషయం. కావున నావిమర్శన స్వపక్షబలోద్దీపకమైందేగాని అన్యంగాదనినామనవి. అథవా కాదని కాంగ్రెస్ మార్షల్ కోర్టులో విచారిస్తారా? ధన్యోస్మి!!

* * *

ఎలెక్షన్లలో కృష్ణాజిల్లా పచ్చిబూతుల పంచాంగం ప్రపంచంలో మరెక్కడా జరగదని "శ్రీమతే రామానుజాయనమః" గూడా అంగీకరించిందే! ఆచండాలమంతా గాంధిగారి పావన నామాన్ని తలకాపెట్టికిరించే కాంగ్రెసువారు మొన్నకృష్ణాజిల్లా ఎలెక్షన్లలో జరిపారో

గూడా త్వరపడుతున్నారని మే మెరుగదుము. అయినను రైతుల హృదయగత వేదనమట్టి సత్వరంగా పూర్తిచేయమని కమిటీవారిని మరొకమాటు కోరుచున్నాము.

[illegible]
రష్య[illegible]
మేగా[illegible]
మిాద[illegible]
జేర్తూ[illegible]
యీహ[illegible]
గోడచ[illegible]
జేయుని[illegible]
దబ్బు [illegible]
దినితాల[illegible]
పద్యాని[illegible]
లిక్షుల [illegible]
పోయింది[illegible]

[illegible]
నీళ్లు [illegible]
తోడు [illegible]
మీ ప్రతి[illegible]
నారయ్య[illegible]
అని అభిమ[illegible]
గాయ [illegible]
పట్టాభి [illegible]
మోపుకున్న[illegible]
శక్కే మిట[illegible]

*

[illegible]
గారిమీ కే [illegible]
బ్రహ్మాయ్య[illegible]
శేర సంప[illegible]
నిష్టక్ [illegible]
ఒకనిహ్పతి[illegible]

[illegible]

మంత్రిపుంగవుల రాక.

మంత్రిపుంగవులు గౌ॥ యాకూబ్ హుస్సేన్ గారును, (ఇరిగేషన్ శాఖామంత్రి,) తన పార్లమెంటరీ సెక్రటరీ కరంత్ గారును, గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారును (లోకల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి) 19 తేది ఉదయం 10 గంటలకు గూడూరు విచ్చేసిరి. జిల్లా కలెక్టరుగారును, బి. వెంకటనారాయణరెడ్డి యం. యల్. ఎ, యల్. సుబ్బరామిరెడ్డి యం యల్. సి, పి. వెంకటసుబ్బారెడ్డి (దక్షిణ జిల్లాబోర్డు ప్రెసిడెంటు) గారలు మరికొందరు అధికార అనధికార ప్రముఖులు స్వాగతమొసంగిరి. చెన్నూరుకు వెళ్లి చెన్నూరు రైతులు, గూడూరు రైతులమధ్య ఒక కాల్వ విషయమై చాలాకాలముగ నుండిన తగరమును గురించి విచారించి గూడూరుకువచ్చి దక్షిణజిల్లా బోర్డు ప్రెసిడెంటు శ్రీయుత వెల్లటి వెంకటసుబ్బారెడ్డిగారింటియందు విందారగించి నెల్లూరునకు రాత్రిలో వచ్చిరి రైతులనేకులు నీటి యిబ్బందుల గురించి విజ్ఞాపనలు సమర్పించుకొనిరి.

నెల్లూరు కలెక్టరు ఆఫీసులో 8 గంటలనుండి 4 గంటలవరకు ప్రజల విజ్ఞప్తులను, వివిధ మెమోరాండములను స్వీకరించిరి. నెల్లూరు చెరువు ఆయకట్టు క్రింది రైతుసంఘమువారు చెరువుకు నీరు వచ్చు ఏటికాల్వ దుస్థితిని తెల్పుచు, దానిని బాగుచేయించినచో ప్రభుత్వమువారికే లాభకరముగ నుండుననిరి. నెల్లూరు కోవూరు తాలూకాలలో రైతులు ఓవర్ సీయర్లవలన పడులంరాల బాధలు వగైరాలగురించి తెలుపబడెను. కలిగిరి జర్నాయక్రింది రైతులు రిజర్వాయరు పూడిపోవుచున్న విషయమును గురించి నివేదించిరి. గౌ॥ యాకూబ్ హుసేన్ గారు యీ మెమొరాండములను పరిశీలించి అవసరసహాయము చేసెదననిరి.

5 గంటలకు మునిసిపల్ పార్కులో మునిసిపల్ కవున్సిలు వారిచే టీపార్టీ యివ్వబడెను. పురప్రముఖులు 200 మంది వరకు ఆహ్వానింపబడిరి. టీపార్టీ అనంతరము ఛైర్మెనుగారిచే సన్మానపత్రము సమర్పింపబడెను. అందు మునిసిపాలిటీ వారికిని, నెల్లూరు పవర్ అండ్ లైట్ కంపెనీవారికిని ఎలక్ట్రిసిటీని గురించి వున్నతగాదా గురించియు, డ్రెయినేజీస్కీము గురించియు తెలుపబడెను. 6 గంటలకు టౌనుహాలులో బహిరంగసభ జరిగెను. గౌ॥ యాకూబ్ హుసేన్ గారు ఉపన్యసించుచు యిరిగేషన్ డిపార్టుమెంటు యందలి కల్మషమంతయును తొలగించి పవిత్రవంతముగ చేయుటకు ప్రయత్నించుచున్నారనియు, ప్రభుత్వమువారికి 1920 నుండి కాంగ్రెసు మంత్రులు 1937లో అధికారం స్వీకరించువంతవరకును వచ్చియుండిన అర్జీలకంటెను, కాంగ్రెసు మంత్రులు అధికారము స్వీకరించిననాటినుండి యీ కొలది నెలలలో వచ్చిన అర్జీలు విజ్ఞప్తులు అత్యధికముగ నున్నవనియు, నెల్లూరు జిల్లాలో నిర్మించుటకు అవకాశములగల కొత్తజలాధారములు, ప్రాజక్టుల గురించి స్వయముగ తెలుసుకొనుటకై వచ్చితిననియు, కాంగ్రెసు మంత్రులు సర్వశక్తుల ప్రజలకు తాము వాగ్దానము చేసిన కార్యక్రమమును నెరవేర్చుటకు ప్రయత్నించుచున్నారనియు, తనకు సమర్పింపబడిన విజ్ఞప్తులను పరిశీలించి అవసర చర్యగైకొనబడుననియు చెప్పిరి. హిందువులు, మహమ్మదీయులు భారతీయులని గమనించి అన్యోన్యత కలిగివుండవలెననిరి. మహమ్మదీయుల ప్రత్యేక కోర్కెలు న్యాయముగ నెరవేర్చబడుటను చూచుట తనధర్మమనిరి. తరువాత మీ॥ పార్లమెంటరీ సెక్రటరీ కరంత్ గారు ప్రసంగించిరి. వీరిప్రసంగము ఇంగ్లీషు. ఉపన్యాసములను వెన్నెలకంటి రాఘవయ్యగారు అనువదించిరి. సభలో జిల్లా రైతుసంఘము తరఫునను, గ్రాంటుస్కూల్సు టీచర్ల తరఫునను, మహమ్మదీయుల తరఫునను విజ్ఞప్తులు సమర్పింపబడెను. రాత్రి 9 గంటలకు డాక్టరు అబ్దుల్ సలామ్ సాహెబ్ యం ఎల్. ఎ. గారింటివద్ద మంత్రిపుంగవులకు విందొసంగబడెను. రాత్రికి నెల్లూరులో విశ్రాంతిగైకొని మరునాడు ఉదయం కారులో ఆత్మకూరుతాలూకాకు గౌ॥ బెజవాడ గోపాలరెడ్డిగారితో కూడా వెళ్లిరి.

ఆత్మకూరు మీదుగా సోమశిలకు వెళ్లిరి. రాత్రికి మరల ఆత్మకూరు చేరిరి. 21 తేది పోడూరు వెళ్లి రాత్రికి కావలి చేరుదురు. 22 తేది ఉదయం ఎక్స్ప్రెస్‌లో మద్రాసు వెళ్లెదరు.

నల్లజండాల కుతంత్రము.

గౌ॥ యాకూబ్ హుస్సేనుగారికి నల్లజండాలు నెల్లూరులోకూడా ప్రదర్శింపబడ్డాయని అనిపించాలని మహమ్మదీయులసభ (బహిరంగంగా అయినారుగాదు (వందలు కాదండోయి) సభ్యులతో మహబూబ్ భాషా సాహెబు గారధ్యక్షతన 18 తేది జరిగింది. టౌను మహమ్మదీయ ప్రముఖులు ఎవరుగాని యీసభకు వెళ్లినటులగాని, నల్లజండాల ప్రదర్శనమునకు తోడ్పడినటులగాని లేదు. ఒకరిద్దరు ఏకారణములచేతనో యీకార్యమునకు పూనుకొనినటుల వున్నది. మంత్రిగారు 19 తేది టౌనుకువచ్చినపుడు బస్సులో కొందరు పిల్లకాయలు నల్లజండాలు పట్టుకొని తిరిగిరి. సాయంత్రం టౌనుహాలువద్ద మీటింగుకు మంత్రిగారు వచ్చినపుడు నిలబడియుండిరి. మహబూబ్ భాషా గారికి బస్సులు వుండటంవల్ల మహమ్మదీయులెవరు చేరులు కలుపకపోయినా, తన సిబ్బందితోనైనా నల్లజండాల కార్యకలాపానికి పూనుకోవడానికి కొంత ఆస్కారం కలిగించింది. ఇష్టమున్నా లేకున్నా కడుపుకోసరం చేయకతప్పదు కదా.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ ఎన్నికలు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ఎన్నికలు 16 తేది బెజవాడలో జరిగెను. 283 మంది సభ్యులకుగాను 227 మంది హాజరైరి.

అధ్యక్షపదవికి డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారును, ఆచార్య రంగాగారును పోటీ చేసిరి. డాక్టరుగారికి 143 ఓట్లును, రంగాగారికి 81 ఓట్లును వచ్చుటచే డాక్టరుగారే ఎన్నుకొనబడిరి.

కార్యదర్శి పదవికి శ్రీయుత గొట్టిపాటి బ్రహ్మయ్యగారికి 161 ఓట్లును, పుచ్చలపల్లి సుందరయ్యగారికి 81 ఓట్లును వచ్చుటచేత బ్రహ్మయ్యగారు గెలిచిరి.

కే. కోటిరెడ్డిగారు (కడప) ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడిరి.

సంజీవిరెడ్డిగారు, చింతమనేని భావయ్యగారు సంయుక్త కార్యదర్శులు.

వెంకటగిరిసభ ఆగింది.

24 తేది వెంకటగిరిలో జరుగవున్న జమీన్ రైతు మహాసభ అచ్చట కలరా ఉన్నందున ఆగినది. వివరాలుముందు.

కాంగ్రెస్ ఎలెక్షన్ గమ్మత్.

6-వ పేజీ కొరవ.

సాయలు చెప్పే అపహాస్యాలేమిటో విచారించి నిజ దిక ప్రతిష్ఠ కాలు—

లోకం జాతీయాన. తెగా ఒకమాట అంటున్నారు. మీరు మూకీభావం వహించడం అంత బాగుండలేకపోయిన నామనిమి.

* * *

సవరణ:—

డాక్టరు ముట్నూరు రంగయ్యగారు ఇక్వొమారెన్సు కంపెనీ డైరక్టరు పదవిలో రాజీపడ్డానని తెనుక విమర్శింపబడ్డ విషయం అబద్ధమనీ, పట్టాభి వ్యతిరేక పక్షంవారే తన్ను ప్రోత్సహించి డైరెక్టరు పదవికి నిలిపారు కావున తన యుద్యోగానికి వారు మసిపుడ్డలేదనీ డాక్టరువారంటున్నారు—

* * *

భూలోకంలో మొన్న జరిగిన రాష్ట్ర కాంగ్రెస ధ్యక్ష స్వయంవరంలో ఆశీర్వదించిన సదస్యులలో కొందరికి బహూకరణాలు ముట్టినవట ప్రయాణ ఖర్చుల పేరుతో - గాంధీమహాత్మా! నీ శిష్యులమైన మేము ఎంతెంత గొప్పపనులు చేసి కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెడుతున్నామో చూడు!

* * *

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసధ్యక్ష పీఠాన్నిగూర్చి జరిగిన ఎన్నికల పోటీ వ్యక్తుల హైనోన్నతాలకు సంబంధించింది కాదు: కాంగ్రెసు ముసలితనానికి, రైతు యువకత్వానికి జరిగిన పోటీ. గవున్నే ఓడిపోతామని తెలిసే రంగా పోటీకేగాడు. ఇందులో అంతపెద్ద మంత్రులబలం, అంతపెద్ద ప్రబలంగల పట్టాభి గెల్చినందుకు సంతోషంగాని- ఊర్ధ్వలోకంలో కాంగ్రెసు దాగికుపందిలి- అధోలోకంలో రైతువక్క, ఈతర తమధైరాల్లో రైతువర్గముండే యీ సందర్భాల్లో ఓడిపోయిన రంగానుగూర్చి చింతించడంగాని అనవసరం. రైతుమూకాలో చైతన్యముంటే మరొకనాడొతుంది ఎందుకు తొందర?

ఓడిపోతామని తెలిసికూడ ఎందుకు పోటీచేయడమని కొందరంటారు. అది పొరపాటు. ప్రతిపక్షంలేని ఏకచ్ఛత్రాధిపత్యం విప్లవికి కారణమౌతుంది. పరపక్షమున్నప్పుడే పోటాపోటీగా పనిచేయడానికి అవకాశం- యువకత్వం వరువెత్తేఅనువు దొరక్కపోయినా ముసలి తత్వాన్ని పరువెత్తించే అవకాశాన్ని కలుగజేయడమే ఈ పోటీ యొక్క అంతరార్థం.

ఇతి తృతీయాధ్యాయః.

నెల్లూరుజిల్లాకు అటవీమంత్రిరాక.

ఫిబ్రవరి 2, 3, 4 తేదులలో అటవీశాఖ మంత్రిగారు నెల్లూరుజిల్లాకు వచ్చెదరని తెలియుచున్నది.

బీహారు రైతుదినము.

ఈనెల తే 23 దిన ఆంధ్రదేశమంతటను బీహారు రైతుదినముగా పరిగణించి, రైతుఉద్యమమును బలపర్చుచూ సభలు జర్పండి.

—ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.



స్వర్గీయ బెజవాడ సుందరరామ రెడ్డిగారు.

ప్రపంచ పరిస్థితులు.

1-వ పేజీ కొరవ.

చైనాకు ఆయుధసామగ్రి

జపానువారి బాంబులు ఎంత విధ్వంసము గావించుచున్నను చైనావారు దృఢమనస్కులై ప్రతిఘటించుచున్నారు. వివిధ దేశములనుండి చైనాకు ఆయుధసామగ్రి ఎగుమతికాబడుచున్నది. డిసంబరు 25 తేదీనుండి ఈ 15 తేది వరకు ఇటలీనుండి 1800 టన్నులు, బ్రిటనునుండి 809 టన్నులు జర్మనీనుండి 620 టన్నులు, అమెరికానుండి 450 టన్నులు, డెన్మార్కునుండి 400 టన్నులు, హాలండునుండి 250 టన్నులు, స్వీడనుండి 100 టన్నులు ఆయుధసామగ్రి దిగుమతిఅయెను. ఇటలీవారి సప్లయి ఎక్కువగనుండుట జపానువారి గుండెలో బల్లెము గ్రుచ్చుకొనినటులున్నది.

* * *

సోవియట్ యూనియన్ నూతన చైతన్యము

రష్యాలో సోవియట్ యూనియన్‌లో స్టాలిన్ అవలంబింపదలచిన కార్యకలాపము కొటికి ఫలించినది. ప్రజాస్వామికసూత్రము పరిపక్వత చెంది యుక్తవయస్సు వచ్చిన ప్రతివానికి ఓటుహక్కు యివ్వబడెను. గతివారమున ఎన్నికలు జరిగెను. ఇచ్చటి శాసనసభయంతటి పెద్దసభ ప్రపంచంలో ఎచ్చటను లేదు. 1148 సభ్యులు గలరు; 150 మంది జాతులకు ప్రాతినిధ్యం కలదు. కార్మికులు, కర్షకులు, పాలనమ్ముకొని జీవనం చేయు పడతులు, శాసనసభ్యులయిరి. 19 సం॥ వయస్సుగల బాలిక సభ్యురాలుగనున్నది. నేడు సోవియట్ యూనియన్ నూతన చైతన్యమునొందెను, సమస్తజనానికి కడుపునిండా ఆహారము నొసంగుచు ప్రపంచానికంతా ఆదర్శప్రాయముగ నున్నది.

ఇందుకూరు పేట ఓవర్‌సీయర్.

ఇందుకూరుపేట ఓవర్‌సియ్యరును గూర్చి తిరుగాపాణకా పట్టాభిరామిరెడ్డిగారును ఇతరరైతులును తే 19 ది కలెక్టరు వారినిదర్శించిరి.

విచారణకు యెక్జిక్యూటివ్ యింజనీయరుతో కూడా కలెక్టరువారుకూడా వస్తారన్నారట- విచారణ ఫిబ్రవరి 6-7 తేదుల్లో జమకూరుకొన్న హమాములో జరుగును.

నెల్లూరుజిల్లా ప్రథమవిద్యార్థి మహాసభ

ఈనెల 29,30 తేదులలో నెల్లూరుయందు జరుగును. అధ్యక్షులు రెవరెండ్ ఎ. యస్. కె. అయ్యంగారు ఎం. ఎ., ప్రారంభకులు ఘాలి నారాయణరావుగారు బి. ఎ., బి. ఎల్. టి.

1938 ఫలములు

—X—

భారతదేశమునకు చాల చెడ్డ సంవత్సరము.

ప్రఖ్యాత భారత జ్యోతిషపండితుని ప్రకటన.

1988 సం॥ ఫలితమును గురించి ప్రఖ్యాత భారత జ్యోతిషపండితుడు, కరాచీ వాస్తవ్యుడు క్రిందివిధముగ తెలుపుచున్నాడు. మొత్తముమీద ప్రపంచమునకంతకును భారతదేశమునకు 1988 చాల చెడ్డసంవత్సరమని తెలియుచున్నది.

ఈ సంవత్సరమునందు గ్రహస్థితివలన ప్రపంచమున జననష్టము చాలహెచ్చు, యుద్ధము, భూకంపములు, రైళ్లు డీకొనుట, విమానములు డీకొనుట, వరదలు మున్నగు వానివలన ప్రజానాశనము కలుగును.

ఐరోపాలో యుద్ధము.

స్పెయినుకు రిపబ్లికుప్రభుత్వము జేకూరును. జర్మనీతిరిగి తన కాలనీలు సంపాదించుకొనును. జర్మనీకి, రష్యాకుయుద్ధము సంభవించును. గ్రేటు బ్రిటను యూరోపులో శాంతి రక్షణకర్తృత్వము వహించి, అమెరికా యూరోపియను రాజ్యములతో మేనెలలో మహాసభ సమావేశపరచును. మొదటి అర్ధవత్సరములో బ్రిటను ప్రయత్నములు జయప్రదములగునుగాని, తరువాయి అర్ధసంవత్సరములలో గొప్ప యుద్ధము తటస్థించి, అందులో ఐరోపాలోని అధికసంఖ్య రాజ్యములు చేయిచేసు కొనును.

బ్రిటనులో లేబరుపార్టీ అధికారమునకు వచ్చును. బ్రిటనుదేశము ఇతరదేశముల తీవ్రమయిన పోటీని ఎదుర్కొనవలసివచ్చును.

ఇటలీ అబిసీనియా

అబిసీనియాలో కష్ట ప్రదమయిన సమస్యలను ఇటలీ ఎదుర్కొనవలసియున్నది. ఈసందర్భమున బహుశా అబిసీనియాచే ఇటలీ గోల్పోవుట తటస్థించును.

ఇటలీలో రెండు పోటీ రాజకీయపక్షము లేర్పడి, ముసోలిని చాల చీకాకు పరచును. కాని, కడపటి ముసోలినీ తగ్గి రాజ్యమున భద్రత కాపాడును.

ఈ సంవత్సరములో రెండు పెద్ద రాజకీయ ఒడంబడికలు జరుగును. జర్మనీ, ఇటలీ, జపానులు కలిసి కట్టుగానుండుటకు ఒకఒడంబడిక చేసుకొనును. వేరొక ఒడంబడికను బ్రిటను, ఫ్రాన్సు, అమెరికా మున్నగు దేశములు చేసుకొనును.

రష్యాలో సివిల్ వార్.

రష్యాలో అంతఃసంగ్రామమున (సివిల్ వార్) ప్రారంభమగును. స్టాలినుకు ప్రతికూలముగా తీవ్ర ప్రచారము సాగును. రష్యాదేశమంతయు భీభత్స పరిస్థితులకు లోనగును.

టర్కీలో క్రొత్త రాజకీయోద్యమము.

టర్కీలో క్రొత్త రాజకీయోద్యమము వ్యాపించును. ప్రస్తుత ప్రభుత్వము దానికి లొంగిపోయి, సత్వరిపాలనా విషయకమగు కోరికలను నెరవేర్పవలసివచ్చును.

మహమ్మదీయ రాజ్యము

మహమ్మదీయ రాజ్యములు ఐకమత్యముగ నుండి, తమతమ దేశముల క్షేమమునకు మాత్రమే శ్రద్ధ వహించగలవు. ఒకానొక మహమ్మదీయ రాజ్యములో ప్రధాన ప్రభుత్వోద్యోగి బలవన్మరణమొందు సూచనలదు. దానితో కొత్తభూకంప మును కొంతవరకున్నది, వివరకు అనదిశేయబడును.

చీనాయుద్ధము

చీనాయుద్ధములో మొదటి అర్ధసంవత్సరము వరకే జపానుకు అపజయములు కలుగును. అంతటితో జపాను యుద్ధము చాలించుకొని ఇంతవరకు జయించుకొన్న జిల్లాలలో బలపడి, వానిని రక్షించుకొనజూచును. మిగిలిన చీనా భాగము లన్నియు ఒక కట్టుగ కేర్పడును.

భారతదేశ కష్టములు

భారతదేశమున కిది చాల చెడుసంవత్సరముగ గనపించుచున్నది. శాంతిక్రమములను కాపాడుటలో కాంగ్రెసు ప్రభుత్వములకు చేతినిండుగ పని. అసంఖ్యాకములుగ రైతు సంఘములేర్పడి, తమరాజకీయ హక్కులను పొందుటకు ప్రయత్నించును.

రాష్ట్రములలో కాంగ్రెసు పార్టీలందు తీవ్ర వివాదము లేర్పడి, కాంగ్రెసు మంత్రివర్గములు రాజీనామా యిచ్చుట తటస్థించును. ఇద్దరు ముగ్గురు కాంగ్రెసు నాయకులు దిరంగతులగునట్లు సూచితమగుచున్నది. యు. పి. లో, అస్సాంలో వరదల భయము. సింధు, బొంబాయి, పంజాబులో కలహములు, దొమ్మీలు సంభవించును.

భారత రాజప్రతినిధి రాజకీయ చర్చలు జరుపు నిమిత్తము ఇంగ్లాండు వెళ్లవచ్చును. ఈచర్చలో పాల్గొనుటకై కార్మిక ప్రభుత్వమువారు బహుశా కాంగ్రెసువాదులను ఆహ్వానించెదరు.

ఏప్రిల్ 18 తేది వరకు దేశమున రోగములు, అంటువ్యాధులు ప్రబలును. శిశుమరణములు విశేషము. జాతీయ సంపద, వ్యాపారము సన్నగిల్లును. అంతట నిర్వ్యాపారత ప్రబలును. గావ మందిరములలో నాటకశాలలలో అగ్నిప్రమాదములు కలుగును. గృహదహనములు, సమ్మెలు నేరములు పెరిగిపోవును.

వస్తువుల ధరలు పెరుగుట ఒక్కటే ఈ సంవత్సర ఫలములలో సంతుష్టిప్రదమయినది. వర్తకులు, దళారీలు విశేష లాభము పొందెదరు.

నెల్లూరు దక్షిణబోర్డు మీటింగు

గవర్నరుకు స్వాగతపత్రము నిరాకరించుట.

16 తేది బోర్డు అధ్యక్షుడు శ్రీయుత పెళ్లేటి వెంకట సుబ్బారెడ్డిగారధ్యక్షతన జరిగెను.

ఫిబ్రవరినెలలో మద్రాసు గవర్నరుగారు నెల్లూరు వచ్చునపుడు సన్మానపత్ర మిచ్చువిషయము చర్చకువచ్చెను. శ్రీయుత బెజ్జవాడ వెంకటనారాయణరెడ్డిగారు ఎం. యల్. ఎ. సన్మానపత్రమివ్వకూడదనిరి. గవర్నర్ జనరల్ గారు మదరాసుకు వచ్చినపుడు మద్రాస్ కార్పొరేషనువారు సన్మానపత్ర మిచ్చియుండలేదనిరి సన్మానపత్ర మివ్వకూడదని ఏకగ్రీవంగా ఆమోదింపబడెను.

బొంబాయిలో హరిజనులకు దేవాలయ ప్రవేశము.

దేవాలయములలో హరిజనులకు ఆటంకములు లేవిదను శాసనదెందనేయుట కొక బిల్లు బొంబాయి శాసనసభలో ప్రవేశపెట్టబడును.

కోడల సందేశము.

తెన్నేరాజు వెంకట చలపతిరావుగారు.

అత్తల గోడలు, కోడల
సత్తయు కొకదాని నొకతె యన్యోన్యంబా
పొత్తుగలిగి యుండనిచో
రిత్తగదా వారిజన్మ రేయింబవలున్॥

అత్తకు చెత్తనమునది
యొత్తెరగున గర్ద్దే!
అత్తయు నానొక కోడలై
మొత్తమునన్ దలచిచూడ ముల్లోకములన్

అత్తయును పదవిరాగా
నత్తకు నెటులయినగాని యతిశయమబ్బున్
చెత్తపయి గాలి వీవగ
నెత్తున కెగురంగజూచు నెగిరెడి బుద్ధిన్॥

అత్తను గదయని దలచుచు
గ్రొత్తగ నత్తింటకేగు కోడలమీదన్
చిత్తములర సాధించిన
నత్తమరాలయినగాని యోర్పునెకోడల్॥

కొడుకునుగని శానత్తయె
కొడుకున కర్ధాంగియగుట గోడలనైతన్
కొడుకున్ గోడల సమముగ
కడుముదమునజూడవలదె! గౌరవమొప్పన్॥

కడుపార గన్నతల్లిని
విడచియు నత్తింటకేరి వినయముతో డన్
కొడుకుకదనుండు కోడల
నడవడికిన్ సంతసింప న్యాయముగాదే॥

చేరింట వాడబిడ్డయి
సారెయిటువచ్చెదాని సాధింపంగా
నోరెట్లు వచ్చునంచును
దూరంబాలోచనమ్ము దోచదదేమో!

ఉగ్గును బాలనుబోసియు
దగ్గర నిన్నాళ్లు బెంచుతలిదండ్రుల, దా
డిగ్గిన వదలిటు వచ్చెను
ఎగ్గునెట్లు దలతునంచు నెంచదదేమో!

పుట్టింట గల్గుభాగ్యము
పెట్టెలతో వరుసనింప ప్రియవరునింటన్
బెట్టుచు చేర్చెడి కోడల
నెట్టుల నిందింతునంచు నెంచదదేమో!

చిరజీవి కొడుకు గావలె
స్థిరతిమగా ముండమోసి, ధాత్రినికోడల్
తరలకవలె వాడి యత్తను
ధరియింపగ గలరె యొట్టివారిణులయినన్॥

కోడలుపోయిన మరియొక
కోడలు జేవచ్చుగాని, కొడుకెన్నటికిన్
రాడని నిత్యముపాటల
బాడుచు నింటింటదిరుగు బాపపుటత్తల్॥

కోడలవలె దనకూతురు
కూడనొకయింటనుండు కోడలెగానన్
కోడల గూతుని సమముగ
జూడవలయుగాదె! యత్తచూడదదేమో!॥

నలువురిలో మాటాడిన
కలుకలు ధరియించి మంచివాసన పూలన్
దలనుదురుకొనిన, కోడల
మిలమిలమని జూచునత్త మించినదేమో!

వంటింట జేసి, తదుపరి
యింటింటిడి పనులు కోడలెన్నో జేయన్
వంటింటనత్త కూర్చుని
తెంటన్ సాధించుచుంట నెత్తియుగాదే!॥

కుక్షిం భుద్వ్యాధులబడు
భిక్షుకు నొకజేతికంచి భిక్షంబిడుచో
తక్షణమె పండ్లుకొరుకుచు
వీక్షించును కన్నులింత విప్పచునాలై॥

అత్తయు కోడల నెయ్యము
గత్తెలగున నైనగాని యేర్పడ రాదం
చుత్తమ గుణమును లొక్కటు
సత్తెము గాకలయునంచు శాసించి రొకో!

సింధు ఖైదీలు.

సింధు ఆరోగ్యశాఖ, జైలుశాఖల డైరక్టరు నివేదికప్రకారము జైళ్లు, సబ్ జైళ్లు, లాకప్పులలో వుండు ఖైదీలకు మాంసము, బియ్యపుఅన్నము, మజ్జిగ ఇచ్చెదరు. వేసవికాలంలో ఖైదికి 4 అవున్సుల మజ్జిగ యిచ్చెదరు. వారానికి 2 మార్లు బియ్యపుఅన్నము పెట్టెదరు, పండుగలకు పిండివంటలు ఎవరైన యిచ్చినచో అభ్యంతరపెట్టరు.

*　　*　　*

గోదావరిజిల్లా తొర్రిగెడ్డప్రాజెక్టు స్కీమునకు సంబంధించిన కాగితములను, కొన్ని విషయములలో పూర్తి వివరములకొరకు చీఫ్ ఇంజనీయరు వారికి పంపిరనియు, అందువలన మార్చి బడ్జటునందు తొర్రిగడ్డస్కీము చేర్చబడదనియు తెలియుచున్నది.

*　　*　　*

మెట్రోపాలిటన్ ఇన్స్యూరెన్సు కంపెని లిమిటెడ్
(కలకత్తా.)

అమోఘమైన అభివృద్ధిగాంచుచున్న సుప్రసిద్ధ భీమాసంస్థ.
మంచి పలుకుబడిగల స్త్రీ, పురుషులు మా ప్రాతినిధ్యము వహించుటకు

కావలెను.

వివరములకు:—

బ్రాంచి, సెక్రటరి　　3, యెర్రబాలుచెట్టివీధి, మద్రాసు.

ఈ. వేణుగోపాలరెడ్డి,
చెంగల్పట్టుజిల్లా, ఇన్స్పెక్టరు.
10, కంబప్పమొదలివీధి
జి. టి. మద్రాసు.

లేక

ఐ. వెంకటేశ్వర్లు పంతులు,
నెల్లూరుజిల్లా ఆర్గనైజరు.
131, థైరాయబజారురోడ్డు,
మద్రాసు.

హరిజనులకు గాయత్రీ మంత్రోపదేశము.

ఆంధ్ర హరిజన తిరువాన్కూరు యాత్ర.

తే 8-1-1938 ది నాగర్‌కోయిల్‌లోని నాగ రాజస్వామిని దర్శించిన తరువాత యాత్రాదళము తే 4-1-1938 ఉదయము అతేపట్టణమునందు కృష్ణకోవెలకు వెళ్లి అచ్చటనుండు కృష్ణదేవుని భక్తితో దర్శించిరి. అచ్చటి స్వామివారి పూర్వ కముగ స్వాగతమిచ్చి స్వామిద్వారమునందు చిత్ర ములను యాత్రికులందరికీ సంతోష హృదయము లతో చూపించిరి. అచ్చట బహిరంగ సమావేశము జరిపిరి.

తే 5-1-1938 ది కన్యాకుమారి అగ్రమునకు వెళ్లి అచ్చట సూర్యోదయమును దర్శించి స్నాన ముచేసి అచ్చట ఏర్పరచబడియుండు అలంకార మగు వేదికపై ఆసీనులై దైవధ్యానము చేసిరి. బ్రహ్మశ్రీ బండపల్లి వల్లయ్యశాస్త్రులవారిచేతను బ్రహ్మశ్రీ గొల్లపూడి సీతారామ శాస్త్రిగారి చేతను, గాయత్రీ మంత్రమును ఉపదేశింపబడెను. తర్వాత నాసికయందు మణులతో ప్రకాశించు చుండు కన్యాకుమారి దేవతను దర్శించిరి. మధ్యాహ్నమునుండి సుచీంద్రమువెళ్లి అచ్చట బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కలయికగల దైవాలయ ప్రాముఖ్యమును దేవతల వివరమును తెలిసికొనిరి. వెంటనే తిరిగి కన్యాకుమారి అగ్రమునకు వెళ్లి అచ్చట సూర్యాస్తమయమును సముద్రమునందు దర్శించి సూర్యుడస్తమించిన పిమ్మట సైకతస్థల మున ఆసీనులై దైవధ్యానముచేసి, పిమ్మట సుచీంద్రమునకు మోటారు బస్సులో ప్రయాణముచేసి రాత్రి 8 గంటలకు సుచీంద్రదేవాలయములోని దేవతల పూజయందు పాల్గొని కొంతసేపు భక్తియుతముగ భజనచేసి తీర్థప్రసాదములు స్వీకరించిఅచ్చటనుండి బయలుదేరి రాత్రి 12 గంటలకు తిరువేంద్రమునకు చేరుకొనిరి. తిరువేంద్రములోని హరిజన సేవాసంఘమువారు ఆతిథ్యమిచ్చి సత్కరించిరి 7 గంటలకు 6-1-1938 తేది భజనతో బయలు దేరి సుబ్రహ్మణ్యం స్వాములవారిని దర్శించిరి తీర్థప్రసాదములను స్వీకరించిరి. హరిజనసేవా సంఘమునందు అనుభవజ్ఞులగు శ్రీయుత యం. గోవిందన్ గారివలన తిరువాన్కూరు ప్రాంతమున గల ఎఝువా, తియ్యలయొక్క సాంఘికవిషయ ములను శ్రీయుత అచ్యుత మీనన్ గారివలన ఆర్థిక విషయములను తెలిసికొని మధ్యాహ్నము 11 గంటలనుండి బయలుదేరి శ్రీతిరువాన్కూరు మహా రాజాగారిచేత ఆహ్వానింపబడి హిజ్ హైనెస్ గారి అతిథుల కేర్పరచబడియుండు బంగళాలో విశ్రమించిరి.

*

రాత్రి భోజనానంతరము శ్రీ బాపినీడుగారు అస్పృశ్యతానివారణ కొఱకైన హరిజన భక్తుల యొక్క చిత్రములతో మ్యాజిక్‌ల్యాంటరన్ ఉపన్యాసమును ఒసంగిరి.

తే 11-1-1938 ది ఉదయము ఎట్టుమన్నూరు దేవాలయమునుదర్శించి అచ్చట ఖరుడు తీసికొని పోయిన ఎడమచేతి లింగము లక్షరూపాయల కిమ్మతుగలిగిన శంఖము 7 బంగారముపేటగుల యున్న గుహానిని దర్శించితిమి.

కుమారనల్లూరు దేవాలయమును ప్రవేశించి భజనలతో దేవతలను ఆరాధించి తీర్థప్రసాదమును స్వీకరించి విష్ణు పండిత గేరకలను వీక్షించితిమి.

తర్వాత కొట్టయం గ్రామమునకు వచ్చి ఖరుడు కోటితో తెచ్చిన లింగమును దర్శించితిమి. తర్వాత హరిజనులకే ఏర్పరచబడిన దేవాలయ మును దర్శించి, శ్రీయుత కె. పి. మాధవకృష్ణ మనోరమ ప్రెస్ గారికి అతిథులమయి అల్పాహార మును స్వీకరించి, క్రైస్తవ యువకుల సాహిత్య సంఘ లైబ్రరీని వీక్షించితిమి. అచ్చట మహా త్మగా ఇండియాపై చిత్రింపబడిన పలకమును తీసి కొంటిమి. తర్వాత దేవాలయమునకుముందు ఏర్ప ఱచబడిన సభయందు శ్రీయుత బాపినీడుగారు ఉపన్యసించిరి.

తర్వాత శ్రీయుత గొల్లపూడి సీతారామ శాస్త్రిగారు ఇప్పటివరకు తాము దర్శించిన దేవా లయములయొక్క పవిత్రతను హరిజన ప్రవేశము యొక్క సమ్మతమును ప్రశంసించుచు కేరళవాసు లను కొనియాడిరి.

తర్వాత చెంగనూరునకు రాత్రివచ్చి విశ్ర మించి కథాకళ్ళిని వీక్షించితిమి. ఉదయము 12-1-1938 తేది చెంగనూరు ఈశ్వర దేవాలయ మును దర్శించితిమి.

తిరువాళ కుమారన్ గారి స్వస్థలమునకు పోవు దారియందు ఆరన్ముల అను గ్రామమున భజ నలతో వాద్యములతో హరిజనులు మమ్ములను సత్కరించిరి. అచ్చట శ్రీ పార్థసారథివారి దేవాలయమును దర్శించి పూజా తీర్థప్రసాదము లను స్వీకరించితిమి. దేవాలయములోనే సభ జరి గెను. శ్రీయుత కుమారన్ గారు యాత్రికులను సభ్యుల కెఱుకపఱచిరి.

పిమ్మట శ్రీ కుమారన్ గారి జన్మస్థానమైన ఎలంతూరునకు వచ్చితిమి. ఇచ్చట బాలికల కోలా టము ఫోటో తీసికొనబడెను. ఆశ్రమమును వీక్షించితిమి. శ్రీ కుమారన్ గారి జననికి అంద ఱము భక్తియుతముగ నమస్కరించితిమి. శ్రీ కుమారన్ గారు అల్పాహారవిందు గావించిరి. అచ్చట మీటింగుజరిగెను. సుమారు 400, 500 మంది మేళతాళములతో మమ్ములను సత్కరించిరి.

సాయంకాలము 8 గంటలకు కొట్టంకారచేరి దేవాలయమును దర్శించి తీర్థప్రసాదమునను స్వీ కరించి అచ్చట దేవాలయము నందే భోజనము చేసితిమి. శ్రీయుతులు మాగంటి బాపినీడుగారు ను, శ్రీయుత బి. యస్. మూర్తిగారును, శ్రీ యుత గొల్లపూడి సీతారామశాస్త్రిగారును ఉప న్యసించిరి. తర్వాత 12½ గంటలకు రైలులో ప్ర యాణముచేసి తెల్లవారి తే 13-1-38 ది 6½ గం టలకు రాజాపాళెం చేరితిమి. తే 13-1-38 ది రాజాపాళెంలో హైస్కూలునందు బసచేసితిమి. అచ్చటనుండి శ్రీవిల్లి పుత్తూరునకు వచ్చి భజనలు చేయుచు దేవాలయ సమీపమున సభజరిపితిమి. అనంతపద్మనాభస్వామి దేవాలయములో కృష్ణ విగ్రహములనుతాకి తొట్టి పూజితిమి. ప్రతిచోట గంధము అక్షింతలు, కుంకుమ, పువ్వులు, తీర్థము పాయసము స్వీకరించితిమి. మహారాజులకు ఎట్లు తీర్థ ప్రసాదము యిచ్చెదరో ఆరీతిగా మేము హరిజనులని చెప్పుకొన్నను సంతోష పూర్వక ముగ మాకు యిచ్చిరి. అక్కడి హరిజనులు కూడ మాతో ఆలయమునకు వచ్చుచుండిరి. మేము ప్రా సము చేసిపోలేదు. దేవాలయ ప్రకటనానంత రము యాత్రికుల సంఖ్య హెచ్చుచున్నదేగాని తగ్గలేదు.

కవాతం మణ్ణుఖం,
ఆంధ్రహరిజన యాత్రాదళ సభ్యుడు.

మ్యాజిలా దున సేద్యపుపనుల సాగింప పను వ్యులు చాలకయున్నందున 1200 మైళ్ల దూర మునయున్న ఆస్ట్రేలియానుండి కూలీలను రప్పింప ప్రారంభించిరి.

పూంజీపతుల త్రిశంకావస్థ

కామ్రేడ్ ఊటుకూరి నరసింహారావు.

పరాధీన భారతదేశదాస్య విముక్తికై సంపూర్ణ స్వాతంత్ర్యమునకై కాంగ్రెసుసంస్థ గత ఏబది సంవత్సరములనుండీ సామ్రాజ్యవాదంతో అనేక యుక్తి పరిస్థితులమధ్యనై హోరాహోరిగా పోరా టాన్ని జరుపు చున్నది. అహింసా బద్ధమగున మన స్వాతంత్ర్య ఆందోళనను ప్రభుత్వం పైశాచిక కృత్యములతో అణచివేయదలచ్చునని కేత్రీ పరదా పద్ధతి. భారత భాగ్యోదయమున కాలవాలమగు కార్మిక కర్షకులు తుదావలముచే దిన దిన ము బాధింప బడుటకు దేశము దాస్య శృంఖలము లలో పడియుండుటకునోరు స్వార్థ ధిలాషులగు పూంజీపతుల నిర్దయహృదయము లనుట నిర్వివాద మయిన విషయము.

కృషీవలుల కాయకష్టఫలితమును హరించి ధన మదాంధులై బ్రిటిష్ ఛత్రముక్రింద చేరిన జమీం దారులు రాజులు మహారాజులలో చాలమంది మొదటనుంచీ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతి రేకులే; కాని పూంజీపతులందరూ స్వాతంత్ర్య పోరాటంలో స్వార్థసిద్ధికై చుప్పనాతివలె జేమ ములు మార్చుకొని ఖద్దరు బురఖాలను తగిలించు కొని సంపూర్ణ స్వాతంత్ర్యభారం తమభుజస్కం ధముల మీదనే యాధారపడియున్నదని తీరువు పెట్టినటె భావించి కాంగ్రెసు మహాసంస్థను దృత రాష్ట్రుని కాగిలింతవలె కాగిలించుకొనుటకు అంగ లార్చుచూ తహతహ పడుటలోగల కుటిల స్వభావమును కార్మికులు గ్రహించక పోవుట వల్లనే నేటికినీ పూంజీవాదము మనదేశములో ఏకచ్ఛత్రాదిపత్యంగా సాగుచుండుటకు కారణ మయినది.

కాని నేడాస్థితి దినదినమూ మారుచున్నది. కార్మిక కర్షకుల హృదయాంత రాళములందు నూత్న భావోత్పన్నమగు భానోదయమవు చుం డుట ముదావహము. కార్మిక కర్షకులు తమ ప్రస్తుత నిర్భాగ్యజీవితమునకుగల కీలకమును గుర్తించుచున్నారు. తమ రక్తమాంసాదులను లోకోక్తులచే మత్యపరచి హరించి తమ్ము ఫకీరు లుగ చేసిన పూంజీపతుల గూడుపుఠాణీ కార్మిక కర్షకులకు బాగుగ అవగతమైనది. పూంజీపతుల అన్యాయ పాపఖాండము చిట్లుచున్నది. దానికి తోడు కార్మిక కర్షకుల రోషానలమహోజ్వాలలు భారతదేశమందేగాక యావత్ప్రపంచమందు సహి తము ప్రజ్వరిల్లుచున్నవి. సుస్థిర సుశీతల సామ్య వాద అవతరణుంభవృష్టికై ప్రతి కార్మిక కర్షకుని హృదయము నిరీక్షించుచున్నది.

అప్పుడే పూంజీపతులలో చలనం ఏర్పడింది. గోడమీది పిల్లులవలెనుండి ఇటు కాంగ్రెసులోనూ అటు ప్రభుత్వంలోనూ తమకుగల హిరణ్యాత్మ వరములు భస్మాసురునివరముగలె పరిణమించునను శంక లోలోపల ఏర్పడినది. కార్మికులు పూంజీ పతులను నిలదీసి బ్రొడ్డుతూ; జైలుపెట్టి తమప్రాథ మిక హక్కులకై సింహగర్జనలు చేయుచున్నారు. ప్రస్తుతము కాంగ్రెసులోగల అతివాద మితవాద కలహ ఫలముగూ పూంజీపతుల ప్రాబల్యము దినదినము క్షీణించుచున్నది.

అంతర్జాతీయ వ్యవహారములలో మహత్తర శక్తులుకుముడుపెట్టుకొని ఊగుచున్న పరిస్థితి వైఖరి పూంజీపతులను మరీ అగాధసాగరములో ముంచుచున్నది. పూంజీపతుల పూంజీవాదము పంటుబడ్డారంభించినది.

"వసంత" తలంటుతైలము.



ఇది పచ్చిమూలికలతోను దుంపలతోను తయారు చేయబడినది. ఎక్కువ భాగం బాదం నూనె చేరియున్నది. పైపూయిదు మెదడగు జ్వర ములకు తలకు రాచిన వెంటనే అత్యధిక వెంపరే చరును తగ్గించును. ముఖ్యముగ మెదడుదోషము లను నివారించును. చత్వారము, కండ్లనీరుకారుట, మంటలు, ఎరుపులిరుగుట, ఎండచూడలేకుండుట, పుసులుకట్టుట, దినములవాటి తలనొప్పి, మాడు పోటు, శరీర తాపము, తత్సంబంధమైన ఉడుకు, పిత్త పైత్యము, మొదలగు వ్యాధులకు దివ్యౌష ధము. అనేక యోగ్యతాపత్రములు కలవు.

8 ఔన్సుల తైలముగల సీసా 1 కి రు 1-0-0
2 ఔన్సుల శాంపిల్ సీసా 1 కి రు 0-4-0

నందం కేశవులు,
కామకాలవీధి, నెల్లూరు.

జాలిగొలిపే
బాలపాపలు

తలిదండ్రులకు ఆనందము కూర్పుతూ అల్లారు ముద్దుగా పెరుగుతూ బంతులవలె గంతులువేస్తూ వుండవలసిన కొంతమంది యీసురోమంటూ బాధలనొందుతూ జీవిస్తూవుంటారు.

పాపము ఆ బాలపాపలకు

లివర్ అండ్ స్ప్లీన్

వ్యాధులు సంక్రమించి వారి ఆరోగ్యమును పూర్తిగా రూపుమాపి వేస్తూవున్నవి. కాలుసేతులు సన్నగిల్లి, పొట్టఉబ్బిపోయి, శరీరము పచ్చబడి, మలబద్ధకము, అరకవిరేచనములు, అజీర్ణము సంప్రాప్తమై ప్రాణము తీస్తూవుంటే పాపమాపిల్లలు ఇంక ఆరోగ్యముగా యెలావుంటారు? వీరికి

బాలభాస్కర

ఆరోగ్యవంతములను ప్రసాదిస్తుంది. లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు బాలభాస్కరమందు పటాపంచలు కావలసినదే. నేడే బాలభాస్కరను మీ బిడ్డలకు యివ్వండి.

ఆయుర్వేదాశ్రమము
మద్రాస్.

నెల్లూరు ఏజంట్లు: సి. సుబ్బారావు అండ్ కంపెనీ
—కెమిస్ట్స్, నెల్లూరు—

ఋణా చట్టం:

ధనికులకా? పేదలకా?

—X—

సెలక్టుకమిటీ తీరని కళంకం.

రైతులోకానికి తీరని నష్టం.

(తేగిరెడ్డి చాలిరెడ్డి, కంధం)

ప్రభుత్వంవారు, పోయిన డిసంబరు 1 వ తేది ప్రకటించిన, ఋణబాధా నివారణ చట్టము, ప్రజలకు ఆనాడే వినంత మేలు చేకూర్చక పోయినా రాబోయే సహాయకారిగానే వుండెను. రైతులకు కొంత యాతన తీరవల్లుండెను. మంత్రులను అభినందించారు.

పోయినా, పోనిద్దామా అన్నట్లు పెంబడి బస్తారు జమీందారులు, పెట్టుబడి దార్లంతా. రైతుల మేలు కోరిన వారైనప్పటికీ, వాతావరణ పరిస్థితులను, ఒత్తిడిని ఎదుర్కొన లేక పోయారు మన మంత్రులు పాపం.

ఆర్థిక మాంద్యం వల్ల 1982 తరువాత డబ్బుకు విలువ హెచ్చుట వలన, అంతకుపూర్వం చేసిన అప్పుల న్నీ 6% వడ్డీతో చెల్లించవలెనని సవరించారు, ఇప్పుడు మాత్రం లేదా? ఆ ఆర్థిక మాంద్యం. ఇటులచేసిన, ఋణ దాతలకు మేలగునట. అసలు బిల్లును ప్రవేశపెట్టుటలో ప్రధానోద్దేశము, రైతులను ఋణబాధ నుండి తప్పించుటయే కాని ఆఘమైన పరిస్థితులు తారుమారైనవి. పెట్టుబడి దార్లకు తప్పని సరిగా యీబిల్లునుండి కొంత నష్టము రాక తప్పదు. ఋణ దాతలకు నష్టము రాకుండా ఋణ నివారణ యేవిధంగానో!

10, 11 క్లాజులలో చేసిన సవరణలు, చాల హాస్యాస్పదంగా వున్నవి. లెక్క గట్టుట సులభముగా యుండుటకు గాను, యిది వరకు నియమించిన రు 6/– వడ్డీని రు 6-4-0 చేశారు. లెక్కగట్టుట కష్టము సుఖము అను నెపము మీద వడ్డీ హెచ్చు చేసి కొద్ది మంది ధనికులకు లాభము చేకూర్చి, హెచ్చుమంది రైతులకు అపారనష్టము కలిగించేదానికంటే రు 6/–లను రు 4-11-0 లకు తగ్గించిన రీవలకు మేలుచేసిన వారగుదురు. లెక్కగట్టుటకూడా సులువుగా నుండెడిది. రైతుల సంపూర్ణ మేలుకోరని యీ లోటును, యీవిధంగా, మాపదలచుకున్నారు మనవాండ్లు.

ఇదివరకు బిల్లులాగే, కొన్ని మార్పులు చేబడ వలెనని యాందోళన చేయుచున్న మాకు, యీ కమిటీ సవరణలు చాల నిరాశకల్గించినవి. నిరాశే కాదు, నిస్పృహకూడా.

అనాదినుండి, తీరని ఋణబాధలకులోనై, క్రుంగి, కృశించిపోవుచున్న రైతులోకానికి, చకోరపక్షులకు చంద్రోదయముమాదిరి ఒక చట్టాన్ని ప్రసాదించారు. తాత్కాలిక పానకములో పుడకర్రవలె, యీ సెలెక్టు కమిటీవార్పు, యిచ్చిన కొద్దిపాటి స్వాతంత్ర్యంకూడా అనుభవించడానికి, వీలులేకుండాచేసి, రైతులకు గొప్పనష్టాన్ని కలుగజేర్చింది.

జమీందార్లు, పెట్టుబడిదార్లు, సాహుకార్లు వారలు, తెచ్చే ఒత్తిడిని ప్రతిఘటించలేనికీ, మంత్రులకు వెనుక రైతుబలం చేకూర్చి పూరితముగా యుండడానికి ఆందోళన చేస్తున్నాయి రైతు సంఘాలన్నీ. కాని, దీనిని సద్వినియోగపరుచుకోకపోగా, విపరీతదృష్టులతో చూస్తారు కొందరు నాయకులు. ఎందుకో?

ఇదివరకున్న ప్రకారం 1937 అక్టోబరు వరకు పూర్వం వడ్డీలంతయు రద్దు అయినప్పటికీ కూడా, ప్రభుత్వము వ్యాయులలెక్క, తక్కువవడ్డీలతో,

కరవు విచారణాసంఘ సంచారము.

మార్కాపురం తాలూకాలో పంటలుపండని ప్రాంతాలను శ్రీ పీబుల్ రెడ్డి అధిపత్యంక్రింద గ్రామాలు ముఖ్యమైనవి తిరిగి విచారణ సల్పుచున్నారు. తిప్పాయిపాలెం, గొట్టిపడియ, చింతకుంట్ల, వేములకోట, మార్కాపురం, తోరణాల, బొమ్మలాపురం గ్రామములలో బహిరంగసభలు జరిగినవి. సభలకు వందలాదిగా రైతులు హాజరుఅయి తమదుస్థితిని కన్నీటిధారలకముగా తెల్పుకొనిరి. శ్రీ పీబుల్ రెడ్డిగారు ఋణనివారణ చట్టమునుగూర్చి విపులముగా ప్రజలకు తేటతెల్లము చేసిరి. త్వరలో దారిద్ర్యయమునుండి, బయటపడవలెనన్న రైతుసంఘములు పెట్టుకొని, ఐకమత్యమును కలిగించుకొనవలయునని యుద్బోధించిరి.

విచారణసంఘమువారు పొలములకు వెళ్లి పంటలస్థితిని గమనించిరి. జొన్న, ప్రత్తి, కంది వరిగె దుబ్బుల మాడిపోవుచున్నవి. యిప్పటిలో వర్షముకురిసినను యిక లాభముండదు. కొర్ర, ఆముక, సజ్జ పంటలు మాత్రం కోతలకుపడినవి. రూపాయకు మూడుఅణాల ప్రకారంకూడా పండలేదు. పశువులకు మేత యట్లవాయని పరితపించుచున్నారు, యిప్పటికి యిప్పుడే పశువులను హీనప్రధరలకు అమ్ముకొనుచున్నారు. తమతిండికే చాలినంత పండించుకొని రైతులు సిస్తులను యెటుచెల్లించవలెనాయని నిరుత్సాహులైయున్నారు. యిట్టితరి ప్రభుత్వం రైతుల సహాయమునకు త్వరపడుట తమకనీసధర్మము వెనువెంటనే రైతుకు అడవులయందు గ్రాసము ఉచితముగా తెచ్చుకొనుటకు సిస్తుమజరా యిచ్చుకొనుటకు ప్రభుత్వం పూనుకొనినచోగాని రైతు రక్షింపబడడు.

యం. పిచ్చిరెడ్డి,

కార్యదర్శి, మార్కాపురం తాలూకా

కరవు విచారణ సంఘం,

తీర్పు వాయిదాలమీద డిసెంబర్ల పద్ధతిప్రకారం, తీర్పులో చెప్పినట్టు అప్పులివ్వకపోతే, రైతు అసలు కూడా యిచ్చుకోలేనంతస్థితిలో యున్నాడని ఆందోళన చేయుచుండగా, యిదంతామాన్తానే 1932 వరకే వడ్డీలు రద్దగుట, తర్వాతివడ్డీ యిచ్చుకోవలెననెడి సవరణ యెంత శోచనీయములో ఆలోచించండి.

పూర్తిగా చెల్లుయివ్వనివారు అసలు మాత్రమే యిచ్చుకోవాలి, యేమాత్రమైనా చెల్లిచ్చివుంటే అసలుకు రెట్టింపు యిచ్చుకోవలసేది చాలా అన్యాయం.

సెలెక్టుకమిటీ సవరించిన ప్రకారం అమల్లో పెట్టిన బిల్లుయొక్క ప్రధానోద్దేశము భగ్నమగుటయేకాక, రైతుకు నిరుపయోగమూ, హానికరముకూడాను. పరపతి యుండదు. బిల్లుప్రకారము యివ్వవలసిన దానికికూడా కోర్టుకు యీడ్వబడి చరస్థిరాస్తులు వేలముచేయబడి మరీ అథోగతి పాలౌతాడు రైతు. బ్రతుకే కంటకమౌతుంది.

మంత్రివర్గానికి విన్నపము.

ఈ సెలెక్టుకమిటీ సవరణలను పూర్తిగా రద్దుగావించి పూర్వపు బిల్లునే యింకా విశాలపరచి, 1932 అక్టోబరునకు అవల, యీవల, అను భేదము లేకుండ, 1937 అక్టోబరు పూర్వపు వడ్డీలన్నియు రద్దుగావించి, 1937 అక్టోబరు తర్వాత అర్థవడ్డీ అములునందుండవలెను. రైతులకు ప్రభుత్వమే డిసెంబర్ల పద్ధతులమీద తీర్పుకొనునట్లు అప్పులిచ్చుట, యీబిల్లు వ్యవసాయ కూలీలకుకూడా వర్తించాలిఅను మొదలుగాగల ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సవరణలను ప్రవేశపెట్టి బిల్లును చట్టము చేయ ప్రార్థించుచున్నాము.

లేకున్న, పంటలుపాడై, ధరలుతగ్గియు, అటు పన్నుభారముతో, యిటు ఋణభారముతో, యిబ్బందుల నలిపివేయబడుచున్న రైతుకు యీ బిల్లు నిరర్థకమగుటయేగాక హెచ్చుయిబ్బందులకు గురియై లక్షలాదిగా అపారనష్టము పొందుదురని మావిన్నపము.



డాంగ్రేగారి బాలామృతము సేవించిన బిడ్డలు యిటుల ఆరోగ్యవంతుల గుదురు

డాంగ్రేగారి బాలామృతము

ఏమి చేయును?

డాంగ్రేగారి బాలామృతము.

(1) బిడ్డలకు మంచి ఆరోగ్యం, పుష్టి కలిగించడంలో దీనికి మించినది లేదు.

డాంగ్రేగారి బాలామృతము

(2) బిడ్డల బలహీనతను పోగొట్టును.

డాంగ్రేగారి బాలామృతము.

(3) బిడ్డల పండ్లను శుభ్రముగనుంచును.

ప్రొప్రయిటర్లు

కె. టి. డాంగర్ అండ్ కంపెని,

బొంబాయి 4

కొత్త సంవత్సరం :: వనితలు :: వరాలు

వరలక్ష్మి

ఆంధ్ర మహిళామణులారా !

1938 లో మీరు లేమే వరములు కోరుకొంటారు ?

ఆరోగ్య సౌఖ్య జీవనమా?

గర్భాశయ రోగనివారణయా?

సత్సంతానమా?

ఈపైన చెప్పేనవి యేవి కావలసియుండినా వనితలపాలిటి వరలక్ష్మి "లోధ్ర", మీకు సమకూర్చగలదు.

"లోధ్ర" సేవనమువల్ల గర్భాశయరోగములు నివర్తించును. కడుపునొప్పి, ఋతుదోషములు మటుమాయమగును. సుఖసంతాన ప్రాప్తికి మార్గమేర్పడును.

వనితల వరలక్ష్మి

లోధ్ర

కేసరికుటీరం :: రాయపేట :: మద్రాసు

తూర్పు గోదావరిజిల్లా రైతులకు హెచ్చరిక.

అఖిలభారత కిసానుసంఘంవారు జనవరి 31 తేది రైతుసంఘసభ్యులుగా చేరుటకు చివరిరోజుగా నిర్ణయించారు. 8 తేదీ తరువాత చేరువారికి యీసంవత్సరం జరిగే యే రైతుమహాసభలోను, ఏ రైతుసంఘ ఎన్నికలలోను, పాల్గొనడానికిగాని ఓటు చెయ్యడానికిగాని హక్కుండదు. సమాజాని కవసరమగు వుత్పత్తికి ముఖ్యకారకులగు రైతులు తమ ప్రస్తుత దుర్భరదారిద్ర్యానికి కారకులెవరని తన్నివారణోపాయాల కొరకు కృషి చేయుటకు వారి ప్రత్యేకసంఘాలవసరమని చెప్పవెంతయు స్వాభావికము. రైతులు, కూలీలు సంఘాలద్వారా ఏర్పడి తమదైనందిన ఆర్థికసమస్యలకై పోరాడుతూ తమ దారిద్ర్యానికి కారణభూతమగు సామ్రాజ్యవాదాన్ని తొలగించుటలో కాంగ్రెసు జరుపుతున్న స్వాతంత్ర్యపోరాటాన్ని తమసంఘాలద్వారా బలపర్చవలసివుంటుంది. ఇట్టి పరిస్థితుల్లో కొందరు కాంగ్రెసు మితవాదులు యిటీవల రైతుసంఘాలపట్ల, రైతువుద్యమ ప్రచారకులపట్ల చూపుతున్న సంకుచితదృష్టి స్వాతంత్ర్య పోరాటాన్నెంతో బలహీనపరుస్తున్నది. "సామ్రాజ్యవాదా న్నెదుర్కొనడానికి ఒక్క కాంగ్రెసే దేశంలో ఏకైకసంస్థగా వుండాలి. యితరసంఘాలేవీ వుండరాదు." అనే కాంగ్రెసు వాదుల ప్రచారం ఫేసిస్టుస్వభావాన్ని వెల్లడిస్తున్నది. వివిధవర్గాలతో నిండివున్న కాంగ్రెసువంటి సంస్థలో నాయకత్వంలో వున్నవర్గం పదితరవర్గాల హక్కులకొరకు తమహక్కులను సహితం త్యాగంచేస్తుందని పూర్తిగా విశ్వసించజాలం. ఈమధ్య మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గంవారు 'రైతు ఋణవిరామ, రైతు ఋణనివారణ' చట్టాలవిషయంలో చేసిన తప్పటడుగులే దీనికి ప్రబల నిదర్శనాలు. వ్యవసాయదారులకు ప్రత్యేకంగా చెయ్యబడ్డ ఋణనివారణచట్టం, మొదట ప్రకటించిన ప్రకారం రైతులకు కొంతలాభకరంగా కనుపించినా వైరివర్గాలవారి ఆందోళన పెద్దకౌన్సిలు సెలెక్టుకమిటీ నాటకాన్నాడించి రైతు ఋణనివారణబిల్లును, జమీందారు షాహుకారు ఋణవసూలుబిల్లుగా మార్చవలసివచ్చింది రాజాజీ మంత్రివర్గానికి. జమీందార్ల షాహుకార్ల ఆందోళనముందు అసహాయక రైతుల ఆందోళన కంఠశోషయే అయింది. దీనికంతకీ కారణం రైతు వుద్యమం. రైతులసంఘబలం కొంత వెనకబడి వుండడమే. దేశంలోని పీడిత [illegible]మాన్యమగు కూలీలు, రైతులు పాల్గొ[illegible] స్వాతంత్ర్య పోరాటం విజయవంతమవుతుం[illegible] గుర్తించిన ఏ స్వాతంత్ర్యప్రియుడూ, కూలీసంఘాలు రైతు సంఘాలు ఉండరాదని చెప్ప సాహసించడు. కాంగ్రెసు వాదులపై వ్యక్తి[illegible]న్నాధారంగా తీసుకొని కాంగ్రెసుహయాం[illegible] పోలీసులు రైతుసంఘాలపట్ల రైతువుద్యమ ప్రచారకులపట్ల జులుమును సాగించ సాహసిస్తున్నారు. కాని సంఘబలం ఏర్పడాలంటే, తమకష్టాలను బాపుకోవాలంటే [illegible] ఎదుర్కొని రైతులెంతో బలిదానం చెయ్యవలసివుంటుంది. గాన రైతుసోదరులందరు మేలుకొని వేలకొలది లక్షలకొలది రైతుసంఘాల్లో చేరాలి. ప్రతిగ్రామ పల్లెలయందు రైతుసంఘాల నేర్పరచాలి.

తుదిగడువుగా నిర్ణయించబడిన యీ జనవరి 31 తేదీలోపునే సభ్యులచేర్పు ఫారములు, సభ్యత్వరుసుముతో సహా జిల్లాఆఫీసుకు చేరినచో అవి ఈ వత్సరం లెక్కే నిగా పరిగణించబడును. గనుక లాకాసంఘాలు రైతుప్రచారకులు కీలకే సభ్యులుగా భావించి విరివిగా మెంబర్లను జేర్చి వెంటనే జిల్లారైతుసంఘ ఆఫీసు, రాజమండ్రికి పంపవలయును.

పెన్మెత్స సూర్యనారాయణ

ఆర్గనైజింగు సెక్రటరీ

తూ. గో. జిల్లారైతుసంఘం.

దివితాలూకా రైతు సంఘము విజ్ఞప్తి

సాముదాయక భూముల అక్రమణలు యెవరును కొనరాదు

చల్లపల్లి యెస్టేటులో మంగళాపురం, లక్ష్మీపురం, పెదకళ్ళేపల్లి, చిట్రపాలు వగైరా గ్రామములకు చెందిన అడవి ఆక్రమణంలోని భూమిని యెస్టేటువారు అమ్ముకొనుచున్నారు. కొనవచ్చునాయని కొందరు రైతులు ప్రశ్నించుచున్నందున అందరికి తెలియుగలందులకై పత్రికద్వారా తెలియపరచుచున్నాను.

భూమి స్వభావం

ఇది సుమారు 1500 ఎకరములు విస్తీర్ణంగల సాముదాయకభూమి. అనాదినుంచి యీ చుట్టుపట్ల గ్రామరైతులు కట్టె, కలప, కంప, ఆకు ఫలవృక్షములు మొదలగు వగైరాలు యెట్టి అభ్యంతరములు లేక అనుభవించేవారు. ఇటీవల కొంతకాలంనుండి యెస్టేటువారు అక్రమించి అమ్మకోవలెనని ఉద్దేశించి ప్రథమంలో రైతులతో ఒక అభిప్రాయమున్నా, యిటీవల ఒక అభిప్రాయంతోనూ రైతుల మధ్యపరచి అనేకరీతుల వారి స్వలాభాల నిమిత్తం చేయుచున్నట్లు తెలియుచున్నది. యిది దౌలుమినహాభూమి. దీనిమీద యెవెన్యూమెంటు కట్టినుండలేదు. యిది వారు అమ్ముకొనుటకు, వారు చెప్పు కారణములకంటె రైతుల సమిష్టి ఉపయోగములకై యేర్పడినదని యెక్కువ నిదర్శనములుగలవు. దీని విషయమై దివితాలూకా రైతు సంఘమువారు విచారించి పరియవసానం గ్రహించినారు. కాబట్టి దీనివిషయమై రైతుసంఘమువారికి యెస్టేటువారికి అభిప్రాయములు వేరుగా ఉన్నవి. యిట్టి సాముదాయక భూములవిషయమై యీనెల 16 వ తేదీనుండి 22 వ తేదీవరకు రాజమండ్రిలో రెవె. లా. అ. ప్రభుత్వ కమిటీవారు విచారించనున్నారు. రైతులకేనని రైతులు వాదింప సిద్ధంగాఉన్నారు. కొందరు భూమికొన నిశ్చయించి కొంతసైకంకూడా యిచ్చినట్లు తెలుస్తుంది. అటుల రైతులందరు త్వరపడినచో ముందు చాల కష్టనష్టములు పడవలసివచ్చుననియు, అభిప్రాయభేదములు తొలగిన తరువాత విషయనిర్ధారణ జరుగునుగాన యెవరును యిట్టి సాముదాయక భూములు కొనవద్దనియు రైతుల క్షేమంకొరకై శ్రమచేయు సేవ యిందుమూలకంగా ప్రకటించుచున్నాను.

గొర్రెపాటి వెంకటసుబ్బయ్య,

అధ్యక్షుడు.

హరిపుర కాంగ్రెసు

500 బస్సులను యేర్పాటు చేయుట.

బి.బి.సి. రైల్వేలైనులో హిందూరకు నవసారి రైలుస్టేషనులనుండియు, తపతీవాలీ రైల్వేలైనులో మాఢీ, బార్డోలీ రైలుస్టేషనుల నుండియును హరిపురమునందలి విఠల్‌నగరుకు ప్రతినిధులు ప్రేక్షకులు మున్నగువారిని తీసుకొనివచ్చుటకు స్వాగత సంఘమువారు 500 మోటారుబస్సుల నేర్పాటు చేసిరి.

ఏ రక్షణతో కూడిన పెట్టుబడియా మీరు కోరుచున్నది!

జీవితము
అగ్ని
నీరు
ఇతర
ప్రమాదముల
భీమా వ్యాపారము
నిర్వహింపబడును.

క్లెయిములు
యేడు కోట్ల
రూపాయలకు
పైగా కలవు.

న్యూ ఇండియా

పాలిసీకంటె యెక్కువ భద్రప్రదమైన మంచి పెట్టుబడి విధానమేదియును లేదు.

ఆదర్శమైన మా అష్యూర్ బెనిఫిట్ పాలిసీ

నిజముగా

ఆదర్శప్రాయమైన పెట్టుబడి విధానము.

ఈ పాలిసీప్రకారము రు 5000 ల పాలిసీ హోల్డరు, తనకుటుంబమునకు రు 15,070 ల విలువగల ఆస్తిని సహితము సమకూర్చ గలుగుచున్నాడు. సదరు ఐడియల్ అష్యూర్ పాలిసి గురించిన కరపత్రములకు దయచేసి మాకు వ్రాసి తెప్పించుకొని చదువుడు.

న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.,

4/5, ఫస్టులైన్, బీచి : : మద్రాసు.

నకలు మందుల చూచి మోసపోకుడు

40 సంలుగా ప్రఖ్యాతికెక్కినది. కేవలము బాధనివారిణి.

అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పుల మాన్పును, వాయుపోటులను బాపును, పార్శ్వపు నొప్పుల బారదోలును, పోట్ల పోగొట్టును, బెణుకుల భేదించును, వాపుల రూపుమాపును, దగ్గును తగ్గించును, దురదను తొలగించును.

అమృతాంజన్ లిమిటెడ్,

మద్రాసు, బొంబాయి, కలకత్తా.



మోసపోకుడు. అనేకాంగ్లాయుర్వేద డాక్టరు లామోదించిన వైద్యం పెంచల నారసింహుని

పెంచలు చర్మరంజన్ (రిజిష్టర్డు)

ఇయ్యది ఒక్క పూతలో తామర, తీట, గజ్జి, ఎంగిలిచిడుము, కరపాకీ, కొలికగుల్లలు, కాళ్లపగుళ్లు మొదలగువానిని గుణమిచ్చుచున్న సామ్మానాపాను. వెల డబ్బీ 0-4-0.

చర్మరంజన్ డిపో (రిజిష్టర్డు)

ట్రంకురోడ్, నెల్లూరు.



మాశిక్తసుడు

జమీన్ రైతుల కష్టములు.

9 వ పేజీ తరువాయి.

ప్రతీకమంటలకు శిస్తు నిర్ణాయములో బాగాలేనటుల లోని శిస్తు నిర్ణయము పరిపోర్తిగానుండు, పలుం జరుగానుదు, న్యాయమూకాదు. ఈ భూమి యొక్క మనపటి శిస్తుకన్నను ఇప్పటి శిస్తు ఎంత మాత్రము అధికమైనదని విచారించుటకు తేలాని, ఇవరిదిశముకాదు.

డొక్కా రామభద్రుడుగారు

(లంకలగన్నవరం)

లంకలగన్నవరం గ్రామంలో నాకు 20 యకరాల భూమియున్నది. 1924 సంవత్సరమునాటికి పూర్తిగా వరీపాలమైనది. 1938 వరకు శేషపన్ను ఇచ్చుకొన్నాను. నాకురెమిషన్ కాని, కొంత కాలం అవుసలకాని చేయకలసినదని 1938 లో శేష అడిగాను. మగల వరదలవలన మామూలు మాను ఎకరాలు మేటవేసెను. అప్పుడు నాభూమి నా కిప్పించమని 1934 నుంచి అనుగుతూవున్నాను. 1938 లో శేష వరదల దస్త్రాలతో ఎస్టేటువారి ఇబ్బందులకు లోనుకావలెనని వత్తుగని వ్రాసిఇచ్చినాను. వరదలన్ని క్రమమైనది కాదనియూ, భూమి తిరుగ ఇచ్చివేయవలయుననియూ, కలెక్టరుగారు అర్జిమవేశారు. వరీపాలమైన భూమి మేటవేసి నప్పుడు గవర్నమెంటువారు తిరిగి ఇచ్చి వేస్తూవున్నారు.

పన్నులు చెల్లించుకొలేకున్నానని చాలసారులు పిటీషనులు పెట్టుకొన్నాను. కాని పన్ను తగ్గలేదు.

చుట్టుపట్ల గవర్న మెంటు భూములకు నాలుగైదు రూపాయలపన్ను వున్నది.

వెంకట భాస్కర రామదాసుగారు

(రావిలంక మెంకపా సైటు)

ఈ మెంకపా కొండమెుదలు రామిసెట్టిగారిది. నాకు రావిలంకలో భూమియున్నది. నాకు మెరక పల్లం నూట యకరాలున్నవి. వీటికి మొదట రు 660/— పన్ను వుండేది. ఇప్పుడు రు 980/— వసూలు చేయుచున్నారు. ఇప్పుడు పల్లపు భూమికి యకరం 1 కి 8 — 8 మొదలు 10 — 8 వరకును, మెరకకు 0-12-0 మొదలు రు 3-0-0 వరకును శేటు వున్నది. చుట్టుపట్ల గవర్న మెంటు భూములకు పల్లానికి రు 4, మెరకకు 0-8-0 పన్ను చెల్లుతూ వున్నది. పన్నులు చెల్లించలేక లకాయిలు పడుచున్నవి. పల్లపుభూమి చెరువుల వల్ల సాగుబడి అవుతూవుండేది కాని పది సంవత్సరాలనుంచి చెరువు గర్భాలుకూడ అమర కానికి ఇస్తున్నారు. ఒక చెరువు గండిపడి పొలముల లోని పంటలు కూడ పాడైపోవుచున్నవి. గండి పడి ఆరు సంవత్సరాలైనది. గండి మరమ్మత్తు చేయించ వలసినదని అర్జీలు పెట్టుకొన్నాము. ఆయాకట్టులో నాలుగవ వంతు అర్జీ పెట్టుకొన్నవారు. కాని చెరువు మరమ్మతు కాలేదు. ఇది కొంతకాలం కోర్టు ఆఫ్ వార్డ్సులో వుండేది అప్పుడు గవర్న మెంటువారు మరమ్మతులు చేయించేవారు. ఇప్పుడు మరమ్మతులు చేయించమంటే డబ్బు లేదనియూ, మాకు అవసరము లేదనియూ చెప్తురారు.

గవర్న మెంటు అధీనమై, ఎస్టేటువారు వచ్చి వప్పగా, మాటలు మోయించడం మొదలయిన పెట్టి దాకి చేయించుకొని [illegible] యున్నారు. ఈ పెట్టి దాకి చాల కాలమునుండి [illegible].

ముగలి రామమూర్తిగారు

(గొల్లప్రోలు)

గొల్లప్రోలు ఎస్టేటుకు 1869 కి పూర్వము రూ 180[illegible] ఉండు. 1869 నుండి రూ 33462 1937 సంవత్సరమునాటికి రూ 58120 లు వరకు శిస్తు పెరిగినది. కొంతభూమి రైత్వారీ పరిమితం తీసికొన్నారు. భూమి తరిగినా పన్ను పెరిగినది. రైత్వారీ పెంచినవారిచ్చిన కంపెనీ శిస్తు ఎస్టేటు వారే తీసికొన్నారు. రోడ్లక్రింద కొంతభూమి తరిగినది. 1908 కి పూర్వం గ్రామమెుత్తం గ్రామ మూడుకేలు గ్రామపెద్దలకు ముఠాగా ఇచ్చి గ్రామస్తులు గోలపెట్టకుండా వుండేటట్లు జేసేవారు. 10 సంవత్సరములలోగా చాలభూమి రైతుచేతిలోనుండి సాహుకార్ల చేతులలోనికి వెళ్లి పోయినది. శిస్తులు హెచ్చుచేతను, ధరలు పడి పోవుటచేతను ఇట్లు జరిగినది. మా భూములకు యకరం 1 కి 25, 26 రేటు వున్నది. కాలువలు మరమ్మతు చేయించమని కలెక్టరుగారికి దివానువారికి అర్జీలు పెట్టుకొంటూవున్నాము. కాని అవి సరిగా జరగడంలేదు. వరదలవల్ల పొలాలలో ఇసుక మేటలు వేసినది. వాటికి పన్ను మాత్రం చెల్లుతూవున్నది. మరమ్మతులులేవు. జాయింటు పట్టాలవల్ల ఒకరు ఇవ్వవలసిన పన్ను మరియొకరు ఇచ్చుకోవలసివస్తుంది. సాముదాయక భూములు ఎస్టేటువారు తమస్వంతమని చెప్పి ఒకరిమీద క్రిమినల్ చార్జీకూడా తీసికొనివచ్చినారు. ఈ సాముదాయకభూమి తాతలనాటినుండి గ్రామస్తులే అనుభవించుచుండిరి. అయిదారు మాసాల నుంచి తగవువచ్చినది. పంటలురాకముందే సెప్టెంబరుమాసం నుంచియే వసూలుచేస్తారు. పంటలు డిశంబరు ఆఖరువరకురావు. శిస్తు ముప్పదియొక్క రూపాయ వున్నది. పండకపోయినా మాకు ఎప్పుడు రెమిషను ఇవ్వరు.

చింతలపాటి శేషగిరిరావుగారు.

(ముక్త్యాల ఎస్టేటు)

వీరు సాక్ష్యము చెప్పుచు వివిధ గ్రామాలలో ఎస్టేటువారు ఎప్పటికప్పుడు శిస్తులను హెచ్చుచేసిరో లెక్కలను చూపించిరి. మరియు గ్రామ కంఠములు, బంజరు భూములు మొదలగు దారులు, పోరంబోకులు మొదలగు సాముదాయక భూములను ఎస్టేటువారు తమస్వాధీనము చేసి కొనిరనియూ, నేడు ఆ భూములయొక్క జాడయే తెలియుటలేదని చెప్పిరి. పట్టాభూములలో ఇండ్లు కట్టుకొనుటకు నజరానా పుచ్చుకొంటూ, మిగత భూమిశిస్తుతోపాటు నివేశనస్థలమునకు కట్టుకొన్న భూమిశిస్తుకూడా అదనంగా వసూలుచేయుచున్నారని చెప్పిరి. తమఎస్టేటులో స్వంత కమతాలవల్ల 30 వేల వరకు వస్తుంది. ఇదంతయు వీరు తాలూకు నజరానాలు వగైరాల తాలూకు భూములనియూ చెప్పిరి.

ఎస్టేటులోనున్న అయిదు చెరువుల క్రిందనున్న తమస్వంత నేలలకే ఆ నీరు వుపయోగించుకొందురు. ఏమైనామిగిలితే రైతులకిస్తారు లేకపోతే లేదు. చెరువులకు ఎప్పుడు మరమ్మతులేదు. ఈ చెరువులను పి. డబ్ల్యు. డి. వారు తీసికొని, జమీందారుగారి స్వాధీనంనుండి తప్పించవలెను. వెల్లంకొండ జోగయ్యతాలూకు యకరం 2-90 సెంట్లు భూమి జమీందారుగారు స్వాధీనము చేసికొని [illegible], వారి [illegible] నిదికాదనియూ, తమదేననియూ స్వాధీనపరచిరి [illegible].

వకీలు గాంధీగారు అధ్యక్షులు ఇల్లాందు బండి [illegible] నిమానము [illegible] కలాపీలో [illegible].

మిత్రులతో మహాత్ముని సంభాషణము.

—X—

"మీరు మాట్లాడిన ప్రతివానిలోను ఇంత వుద్రేకము ఉంటుంది, ఎట్లు రాయగలుగుతారు" అని నాగపూరులో గాంధీమహాత్మునిని సి. రాజగోపాలాచారిగారు అడిగిరి.

"కామక్రోధాదులను జయించవలెనని గీతలో చెప్పినమాటలు యింతవరకు నాకు అనుభవములోకి రాలేదు, నేనెవరితో మాట్లాడుచుండినప్పటికీ, నేనిని కూర్చి మాట్లాడుచుండినప్పటికీ, సత్యము, అకలంకము సత్యము ప్రకటీభూతమగునట్లు మాటమాటకు నాయుక్తిమతమగుటచే నేనేది మాట్లాడినను అది ఆవ్రేశముతో కూడివుండును" అని గాంధిమహాత్ముడు చెప్పెను.

"మీరు బాగుగా నెమ్మదికలుగువరకును మీ పనులన్నిటిని మీరెందుకు మరచిపోవాలరని" ఆచారిగారనిరి.

"ప్రాణము పోయినప్పటికీ, మరువబడజాలని విషయములు కొన్నియుండును, వీనిలో నొకటి అండమాన్ ఖైదీలకు, బెంగాలు డిటెన్యూలకు సంబంధించిన విషయము" అని మహాత్ముడనిరి.

"అల్పులనియూ, అల్పములగు విషయముల నియూ మేము తలచువాని విషయమై మీరింత అమూల్యమగు కాలమునేల వినియోగించెదరు" అని మరొక మిత్రుడనెను.

"అవిమీకు స్వల్పములు, అప్రాముఖ్యములని తోచునుకాని, నాకట్లుకాదు. 50 సంవత్సరములనుండియు నేనీవిధముగానే చేయుచుంటిని, ఇప్పుడు నాపద్ధతిని నేను మార్చుకొనజాలనని" మహాత్ముడనెను.

"జీవించుటకు బుద్ధిపూర్వకముగా ప్రయత్నించుచున్నట్లు అనేకసార్లు మీరు చెప్పియుంటిరి కదా" అని జమ్నాలాల్ బజాజిగారనిరి.

"ఔను, చెప్పియుంటిని కాని చావుతప్పించుకొనుటకుగాను ఈసంవత్సరాంతమువరకును హిమాలయ పర్వతములకు వెళ్లవలసినదని నన్ను కోరుచున్నారు. నేనెన్నటికిని అట్లుల చేయజాలను. ఎన్నివిధముల తప్పించుకొనవలెనని ప్రయత్నించినను మరణము తప్పదు. తన ఆరోగ్యమునెట్లు రక్షించుకొనవలెనో తెలిసిన కొలదిమంది ప్రజాహితజీవనులలో నేనొక్కడననికూడ మీరెరుంగుదురు. నాచేత యేమిపని చేయించుకొనవలెనో భగవంతునికి తెలియును. తనపనికి నేనెంతకాలమవసరమో అంతకాలమువరకే ఆయన నన్ను బ్రతుకనిచ్చును గాని తర్వాత ఒక్క ఘడియకూడ ఆయన నన్ను బ్రతుకనివ్వడు" అని మహాత్ముడనెను.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీల సంఘము

పైసంఘానికి కార్యదర్శులు ఇద్దరుకాక మరి ద్గురు కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకొనవలసి యున్నదికాబట్టి వీరిలో ముగ్గురువ్యవసాయకూలీలపేర్లను వారికైపాటుపడు మరిఇద్దరు ఇతరులపేర్లను సూచింపగోరుచున్నాము. కమిటీలలో సగానికి తక్కువకాకుండా కూలీలే సభ్యులుగా నుండగలసిన నియమమున్నందున పైసంఖ్య సూచించబడినది. ఈ పేర్లు 31—1—38 తేదీలోగా నెల్లూరు పుబడినది. ఈ పేర్లు 31—1—38 తేదీలోగా నెల్లూరికి మాపేర తెలుపవలెను. పై సంఘముయొక్క స్థాయిసంఘ సభ్యులే పైపేర్లను సూచింపనర్హులు.

వెన్నెలకంటి రాఘవయ్య

రుప్పూరు బలరామిరెడ్డి

సంయుక్త కార్యదర్శులు.



కావలి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 1 of 1938.

పిటీషనర్లు (1) రాచేటి రొలిజబెత్ (2) జాకవిల్సన్ మోజెస్ మయినరయినందున నెక్స్టుఫ్రెండు తల్లి 1 పిటీషనరు (3) కొడవటి కంటిపాల్ (4) కొడవటికంటి కోటికమ్మ.

ఎదిరిలు

రెస్పాండెంట్లు:— 1 రాచేటి శేకబ్

2. రాచపూడి మరియమ్మ.

యీ నెంబరున పిటీషనర్లు శేటు రాచేటి మోజెస్ తాలూకు ఓరియంటల్ గవర్న మెంటు సెక్యూరిటీ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ నెం 482152 రు పాలసీ మొత్తం రు 1086-0-0 లకు తమకు వార్సు సర్టిఫికేటు యిప్పించమని కోరి పిటీషను దాఖలు చేసుకొనియున్నారు. యిందువిషయమై యెవరికయినా ఆక్షేపణలున్న యెడల 1938 సంవత్సరము ఫిబ్రవరి నెల 22 వ తారీఖు పగలు 10 గంటలకు యీకోర్టులో హాజరయి తెలుపుకొనవలెను.

కావలి 17-1-1938. } దేశభట్ల రంగయ బి. ఎ, పిటీషనరు ప్లీడరు.

నెల్లూరు అ॥ డి॥ ము॥ కోర్టులో

1937 సంవత్సరపు అసలుదావా నెం 384 రు.

కాటంరెడ్డి శేషమ్మ ... వాది.

యెదిరి

మెంగుర్లూరు వీరమ్మ ... ప్రతివాది.

యీ నెంబరు ప్రతివాదికి యిందువలన తెలియ జేయునది యేమనగా.

వాది పేరటికి నీభర్తశేటు మెంగర్లూరు పిచ్చయ్య వ్రాసియిచ్చియుండిన ప్రోనోటుబాకీ రాబట్టుకొనుటకుగా దావాదాఖలు చేసినందున నీకు దావానోటీసు నిమిత్తమున్ను, సదరుదావాలో ఐ. ఏ. నెం 512/37 దరఖాస్తు నీభర్తతాలూకు స్థిరాస్తిని పాలుజప్తికోరి జప్తిచేయబడినందున అందు మీద నీకుఆక్షేపణ నోటీసు నిమిత్తమున్ను, తే 27—1—1938 ది నాటికి వాయిదా వేయబడి యున్నది. సదరుతేదిన వుదయం 10 గంటలకు నీవు కోర్టుకు హాజరైనీకేదైన ఆక్షేపణలున్న తెలుపకొనని యెడల నీపరోక్షములో తీర్మానింపబడును.

నెల్లూరు 20-1-38. } మేనకూరు ఆదిశేషారెడ్డి, వాదిఅడ్వకేటు.

వ్రణ చికిత్స

ఆపరేషను అక్కరలేదు.

సమస్తవ్రణములు ఆపరేషను అక్కరలేకనే చికిత్స చేయబడును. సమస్త స్త్రీవ్యాధులకు గాటుకలు చేయబడును. [illegible] సందం కేశవులు, [illegible], నెల్లూరు.

Printer Publishers, and Editor—N. V. Rama Naidu, Zamin Ryot Press 92 Danduvari St, Nellore.